

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

ప్రాణాలు పోయినా పర్లేదు కానీ వైసీపీ ముష్కర మూకకి క్షమాపణ చెప్పేది లేదన్న మునిరాజమ్మ తెగువకు వందనం. వైసీపీ పాలనపై నిరసనగళం వినిపించిన బలహీన వర్గాల మహిళ హెూటల్‌ను కూల్చి, వైసీపీ పాతాళానికి పడిపోతే, బెదరక నిలబడిన మునిరాజమ్మ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# సమాజమా! నీ పయనమెటు?

- ఎంఎల్ఏ బూట్లు నాకితే క్షమిస్తారా?
- నోరువిప్పి సమస్య చెప్పుకోవటమే నేరమాయే!
- ఆ నేరానికి రోడ్డున పడ్డ ఒక బీసీ కుటుంబం
- ఒక బీసీ మహిళపై ఉన్మాదుల ప్రతాపం

రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఆటవికం, అనాగరికం అన్న పదాలు చిన్నబోతున్నట్టు అనిపిస్తున్నాయి. అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులు బరితెగించి వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలపై 'కుల' అహంకారాన్ని ప్రదర్శిస్తూ వ్యవహరిస్తున్న వైనం సభ్యసమాజానికే తలవంపులు తెచ్చే విధంగా వున్నది. ఇప్పటివరకు వాహనం, మైకు, స్టూలు, ఆటో, వంటి వాటికే పరిమితమైన 'ఉక్రోషం' ఇప్పుడు మనుషుల మీద చూపనారంభించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జరుపుతున్న యువగళం పాదయాత్ర సందర్భంగా ఒక బీసీ మహిళపై అధికార పార్టీ కి చెందిన కొంతమంది ఉన్మాదులు హద్దుమీరి వ్యవహరించారు. శ్రీకాళహస్తిలో తోపుడుబండిపై టిఫిన్ సెంటర్ నడుపుకుంటున్న రజక సామాజిక వర్గానికి చెందిన మునిరాజమ్మ విషయంలో అధికార పార్టీకి చెందిన కొంతమంది ఉన్మాదులు వ్యవహరించిన తీరు వారి బరితెగింపుకు పరాకాష్ట. శాసనసభ్యుడు బూట్లు నాకితే క్షమించి వదిలేస్తారు అని కొంతమంది నాయకులు ఆమె వద్దకు రాయబారానికి రావటం దేనికి సంకేతం? అసలు వీళ్ళు మనుషులేనా? అన్న అనుమానం కలుగుతోంది. నాగరికత లేనిరోజుల్లో సైతం ఇంత అనాగరికంగా వ్యవహరించిన సంఘటనలు మనకు చరిత్రలో కానరావు. చరిత్రలో మనం చదువుకున్న అత్యంత క్రూర నియంతలు సైతం ఈ విధమైన సంఘటనలు చూసి సిగ్గుపడతారేమో అనిపిస్తోంది. ఆ అభాగ్యురాలు యువగళం పాదయాత్రలో వున్న లోకేష్ వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయాన్ని, అవమానాన్ని పూసగుచ్చినట్టు వివరించింది. ఆమెకు జరిగిన అన్యాయం చిన్నదేమీ కాదు. ఆమె ప్రతిరోజూ టిఫిన్ లు విక్రయించుకునే



జీవనోపాధిగా వున్న తోపుడు బండిని ధ్వంసం చేయటం, దేవాలయంలో పనిచేస్తున్న ఆమె భర్త వెంకటాద్రిని ఉద్యోగం తొలగించటం జరిగాయి. ఒకవైపు భర్తకు ఉద్యోగం, మరోవైపు తనకు జీవనోపాధి పోయి ఆ కుటుంబం రోడ్డున పడింది. అయినా ఆ ఉన్మాదుల కడుపు మంట చల్లరాలేదు. వారికి

1లో

# మహిళా రిజర్వేషన్ బిల్లు బాధ్యత టిడిపిదే

- చట్టసభల్లో రిజర్వేషన్లపై లోకేష్ హామీ



- మొబైల్ నుంచే సంక్షేమ పథకాలకు దరఖాస్తు విధానం
- ప్రజల చుట్టూ ప్రభుత్వం
- చంద్రబాబు తోనే మహిళలకు భద్రత
- మహిళా సదస్సులో లోకేష్ వెల్లడి

చట్టసభలలో మహిళలకు రిజర్వేషన్ కల్పించే బాధ్యతను తెలుగుదేశం పార్టీ స్వీకరిస్తుంది అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. అందుకు సంబంధించిన బిల్లు పార్లమెంట్‌లో ఎప్పటినుంచో పెండింగ్‌లో వున్నదని, దానికోసం టిడిపి ఎంపీలు పోరాడుతున్నారని చెప్పారు. యువగళం పాదయాత్రలో భాగంగా చంద్రగిరి నియోజకవర్గం కాశిపెంట్ల గ్రామంలో మంగళవారం మహిళలతో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో లోకేష్ మాట్లాడారు. ఎన్టీఆర్ సిఎం అయ్యాకే మహిళలకు ఆస్తిలో హక్కు విశ్వవిద్యాలయం ఏర్పాటు వంటి వాటితో పాటు చట్టసభల్లోనూ ఎక్కువ అవకాశాలు వచ్చాయని లోకేష్ తెలిపారు. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే చంద్రబాబు డ్వాక్రాసంఘాలు తెచ్చారన్నారు. 1999 లో చంద్రబాబు తీసుకువచ్చిన దీపం పథకం ద్వారా ప్రతి ఇంటిలోనూ గ్యాస్ కనెక్షన్ వున్నదని చెప్పారు. 2014 వరకు రూ.200 గా వున్న పెన్షన్‌ను చంద్రబాబు ఒకేసారి రూ.2.000 చేశారన్నారు. పసుపుకుంకుమ, డ్వాక్రారుణాల మాఫీ.

1లో




సదస్సుకు అన్ని విధాలా సిద్ధం అవుతున్నావా బావా?!

# బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం

- నారా లోకేష్ వెల్లడి

- ధోబీ ఘాట్‌లకు ఉచిత విద్యుత్
- దేవాలయాలలో కాంట్రాక్ట్‌లు రజకులకే
- రజక భవనాల నిర్మాణానికి సహకారం
- రజకసామాజికవర్గ ప్రతినిధుల భేటీలో లోకేష్

టిడిపి అధికారంలోకి రానే బిసివర్గాల రక్షణకోసం ప్రత్యేక చట్టం తీసుకు వస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. తిరుమలతో సహా రాష్ట్ర వ్యాప్తంగా వున్న దేవాలయాలు అన్నింటిలో బట్టలు ఉతికే రజకులకు కాంట్రాక్టులు ఇస్తామని చెప్పారు. యువగళం పాదయాత్రలో



భాగంగా చంద్రగిరి నియోజకవర్గం మామండూరు విడిది కేంద్రంవద్ద మంగళవారం రజకసామాజిక

1లో

# మహిళా రిజర్వేషన్ బిల్లు బాధ్యత టిడిపిదే



(మొదటిపేజి తరువాయి)

అభయహస్తం పథకాల ద్వారా మహిళలకు ఆర్థికసహాయం చేశారని వివరించారు. టిడిపి హయాంలో ఏనాడూ నిత్యవసరాలు, గ్యాస్ ధరలు ఇంతలా పెరగలేదన్నారు. జగన్ మహిళలను అన్నివిధాలుగా మోసం చేశాడని విమర్శించారు. 45 సంవత్సరాలు నిండిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మహిళలకు పెన్షన్ ఇస్తానని చెప్పటం, మద్యపాన నిషేదం చేసిన తర్వాతనే ఎన్నికలలో ఓట్లు అడుగుతానని చెప్పటం, వంటి మోసాలకు పాల్పడ్డాడని విమర్శించారు. ఒక ఇంట్లో ఎంతమంది వున్నా, అందరికీ అమ్మఒడి వర్తింపచేస్తానని నమ్మించి ఓట్లు వేయించుకున్నారని చెప్పారు. చట్టం లేని దిశ పోలీసుస్టేషన్లు తెచ్చి మహిళల్ని మోసం చేస్తున్నారని ఆరోపించారు. దిశ చట్టం అమల్లో లేదని పోలీసులు కేసులు నమోదు చేయటం లేదన్నారు. అన్యాయం జరిగిన మహిళలను పరామర్శకు వెళితే తనపైనా కేసు బనాయించారని లోకేష్ తెలిపారు. తాను ప్రజలకోసం, మహిళలకు అండగా నిలబడేందుకు పోరాడుతునాన్నని. ఎన్ని కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. చంద్రబాబు అంటేనే భద్రతకు నిలువెత్తు నిదర్శనమన్నారు. మహిళా రక్షణ చంద్రబాబు తోనే సాధ్యమవుతుందని చెప్పారు. జగన్ అధికారంలోకి వచ్చాక యువతను గంజాయి మత్తులో ముంచుతున్నాడని ఆరోపించారు. వైసీపీ పాలనలో మహిళలకు. భద్రత. గౌరవం లేకుండా పోయిందన్నారు. జగన్ రెడ్డి పాలనలో బధ్నాలు పెరిగాయి. అవి పోవాలంటే చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి కావాలన్నారు. సొంత చెల్లి, తల్లిని గౌరవించని వ్యక్తి రాష్ట్ర మహిళల్ని ఏవిధంగా గౌరవిస్తారని ప్రశ్నించారు. శాసనసభ సాక్షిగా తన తల్లిని అవమానిస్తే కోలుకునేందుకు నెలరోజులు పట్టిందని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. శాసనసభలోనే మహిళలకు గౌరవం లేనందువల్లనే వారిపై దాడులకు తెగబడుతున్నారన్నారు. మహిళలకు ఉపాధి కల్పించేందుకు చంద్రబాబు ఎన్నో కంపెనీలు తీసుకువస్తే జగన్ వాటిని పక్కరాష్ట్రాలకు తరిమేశాడని ఆరోపించారు. ప్రస్తుతం ప్రతి గడపలోనూ ఒక నిరుద్యోగి వున్నాడన్నారు. ఈ పరిస్థితి పోవాలంటే చంద్రబాబు మళ్ళీ సిఎం కావాల్సిందేనన్నారు. జగన్ ను చూస్తే జైలు గుర్తుకు వస్తున్నందువల్లనే రాష్ట్రానికి, కంపెనీలు. పెట్టుబడులు రావటం లేదని చెప్పారు.

**ఉక్కుపాదంతో అణచి వేస్తాం**

టిడిపి అధికారంలోకి రాగానే అక్రమదందాలు, భూకబ్జాలు అన్నింటిని ఉక్కుపాదంతో అణచివేస్తాం అని లోకేష్ వెల్లడించారు. టెక్నాలజీని ప్రజల చెంతకు చేరుస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వమే వారి చుట్టూ తిరిగేలా చేస్తామని చెప్పారు. సంక్షేమ పథకాలన్నింటికి మొబైల్ నుంచే దరఖాస్తు చేసుకుని. పైరవీలకు తావులేకుండా చేస్తామని తెలిపారు. డీకేటీ భూములను క్రమబద్ధీకరించడానికి అవసరమైన చట్టం కర్నాటకలో అమలులో వున్నదని. దానిని అధ్యయనం చేసి మెరుగైన విధానాన్ని మ్యానిఫెస్టో లో



పొందుపరుస్తామని చెప్పారు.

**దిశ చట్టం ఏం పీకుతోంది?**

శ్రీకాళహస్తిలో ఓ రజక మహిళ తన సమస్యను నాకు విన్నవించుకుంది. సదరు మహిళకు సంబంధించిన వ్యాపారాన్ని ధ్వంసం చేశారు. అక్కడి ఎమ్మెల్యే తన కాళ్లు పట్టుకుంటే వదిలేస్తానని ఆ మహిళను బెదిరిస్తున్నాడు. దిశచట్టం ఏం పీకుతోంది? అని లోకేష్ ప్రశ్నించారు. మహిళలు భయపడాల్సిన అవసరం లేదు. ఒక్కరు, ఇద్దరు, వేలు, లక్షలు, కోటి మంది మహిళలు ప్రశ్నిస్తే ఈ ప్రభుత్వం ఏం చేయలేదన్నారు. మీరు పోరాడండి. మీకు తోడుగా మేముంటాం. అని వారికి భరోసా ఇచ్చారు. గతంలో అమలైన సంక్షేమ పథకాలన్నింటిని పునరుద్ధరిస్తామని, ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని చెప్పారు. హక్కుల కోసం జరిపే పోరాటానికి యువగళం వేదికగా నిలుస్తుంది అని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వున్న మహిళల లో చైతన్యం నింపేందుకే యువగళం ప్రారంభించినట్టు చెప్పారు. " మీ జోలికి వైకాపా కుక్కలు వస్తే నాకు చెప్పండి, ఆ కుక్కల తోలు తీస్తాం." అని మహిళలకు భరోసా ఇచ్చారు. మహిళలపై అసభ్యకర పోస్టులు పెడితే, వాళ్లను చెప్పులతో కొట్టండి అని పిలుపునిచ్చారు. మోసకారి హామీలతో నట్టేట ముంచిన జగన్ రెడ్డిని తరిమికొట్టాలన్నారు.

# సమాజమా! నీ పయనమెటు?

(మొదటిపేజి తరువాయి)

పరిపాటైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును సైతం ఆ బీసీ మహిళపై బనాయించారు. ఇప్పుడు ఇంటిని సైతం కూల్చేందుకు ప్రయత్నిస్తున్నారని వినిపిస్తోంది. ఇంత దారుణాలకు ఒడిగట్టడానికి ఆ అభాగ్యురాలు చేసిన నేరం ఏమిటనే సందేహం కలుగవచ్చు. యువగళం పాదయాత్రలో భాగంగా లోకేష్ ఆ ప్రాంతానికి వచ్చినప్పుడు. వైసీపీ పాలనలో తాము పడుతున్న ఇబ్బందులను ఏకరువు పెట్టడమే. అదే ఆమె చేసిన ఘోరనేరం. అందుకే ఒక బీసీ మహిళకు ఇన్ని ఇబ్బందులు. తాను చావనైనా చస్తానుగాని, క్షమాపణ చెప్పే ప్రసక్తే లేదని, ఇల్లు కూల్చివేస్తే చెట్టుకింద బ్రతుకుతాను అని ఆ మహిళ చెప్పటం వారి ఆత్మగౌరవానికి ప్రతీక. బీసీల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మునిరాజమ్మను అభినందించాల్సిందే. ఇది ఒక్క బీసీ మహిళకే జరిగిన అన్యాయం కాదు. రెండు రోజుల



క్రితం అనంతపురం జిల్లా కదిరిలో ఒక ఎస్సీ ప్రజాప్రతినిధి, ఒక మైనారిటీ మహిళా పట్ల సైతం ఇదే విధమైన అధికార 'అహం' ప్రదర్శించిన సంఘటన చోటుచేసుకున్నది. బీసీ, ఎస్సీ, మైనారిటీలు, అందులోనూ మహిళల పైన సైతం చోటుచేసుకున్న ఈ విధమైన ఉన్మాద చర్యలు ఒక విధమైన భయాందోళన సృష్టించటానికి దోహదపడుతున్నాయి. ఎస్సీ, ఎస్టీ వర్గాల ఆత్మగౌరవాన్ని పరిరక్షించటంతో పాటు, ఆయావర్గాలకు సామాజిక భద్రత కల్పించేందుకు నిర్దేశించిన అట్రాసిటీ చట్టాన్ని పెద్ద ఎత్తున దుర్వినియోగ పరుస్తున్నారనటానికి ఇటీవలికాలంలో ఎన్నో నిదర్శనాలు కనిపిస్తున్నాయి. అమరావతి ఉద్యమ సందర్భంగా ఏకంగా దళిత రైతులపైనే ఈ చట్ట ప్రయోగం జరిగింది. ప్రస్తుత పరిస్థితుల్లో న్యాయస్థానాలు, రాజ్యాంగ ప్రసాదిత హక్కులను పరిరక్షించటం సామాన్య ప్రజానీకానికి కొంతమేర ఊరటనిస్తోంది.



తూర్పు రాయలసీమ లో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా మన అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ విజయం కోసం మార్టూరు మండలంలో స్థానిక ఎమ్మెల్యే పరుచూరి సాంబశివరావు సహకారంతో. మండల పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు అధ్యక్షతన క్లషరు యూనిట్ ఇన్చార్జీలు. గ్రామ పార్టీ అధ్యక్షులు .ముఖ్య నేతలతో మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పర్చూరు నియోజకవర్గ. ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకురాలు భీమనేని వందనాదేవి

# బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం

(మొదటిపేజి తరువాయి)

వర్గం ప్రతినిధులతో లోకేష్ భేటీ అయ్యారు. తమకు ధోబి ఘాట్స్ నిర్మించాలని, రాయితీపై వాషింగ్ మెషీన్ లు, ఐరన్ బాక్సులు అందించాలని,దేవాలయాలు, ఆసుపత్రులలో రజకులకు కాంట్రాక్టులు ఇవ్వాలని, ధోబీ ఘాట్ ల విద్యుత్ బిల్లుల కోసం వేధింపులకు గురిచేస్తున్నారని, ఇతర రాష్ట్రాలలో మాదిరి రాజకులను ఎస్సీలలో చేర్చాలనిమ్ తిరుపతిలో రజక భవనాలు నిర్మించాలని, చెరువులలో బట్టలు ఉతుక్కునేందుకు వైసీపీ నేతలు దౌర్జన్యం చేస్తున్నారని, తదితర సమస్యలను రజక సామాజిక వర్గ ప్రతినిధులు లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. వారి సమస్యల పట్ల లోకేష్ సానుకూలంగా స్పందించారు. లోకేష్ మాట్లాడుతూ టిడిపి అధికారంలో వున్నప్పుడు ఆదరణ పథకం ద్వారా వాషింగ్ మెషీన్ లు, ఐరన్ బాక్సులు ఇచ్చామని, 22 కోట్లతో ధోబీ ఘాట్ లను నిర్మిందామని, రజక సామాజిక వర్గానికి చెందిన దువ్వారపు రామారావును శాసనమండలి సభ్యునిగా నియమించామని వివరించారు. జగన్ పాలనలో రజకులపై వేధింపులు ఎక్కువయ్యాయని, వారిపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పుడు కేసులు బనాయించిన అధికారులపై న్యాయ విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని లోకేష్ హెచ్చరించారు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు ఇస్తామని చెప్పి జగన్ మోసగించారని ఆయన విమర్శించారు. జగన్ బీసీలకు వెన్నెముక విరిచాదన్నారు. బీసీలకు పుట్టినిల్లు టిడిపి అని చెప్పారు. టిడిపి తోనే బీసీలకు, రాజకీయ, ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చిందని తెలిపారు. రాజకులను ఎస్సీలలో చేర్చేందుకు టిడిపి ప్రభుత్వం ఒక కమిటీ వేసిందని, ఆ కమిటీ నివేదిక సైతం ప్రభుత్వం వద్ద వున్నదని వివరించారు. అదేవిధంగా రజక భవనాల నిర్మాణానికి సహకారం అందిస్తామన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే ధోబీ ఘాట్ లకు విద్యుత్ ఉచితంగా ఇస్తామని తెలిపారు. చంద్రబాబు నిర్మించిన వాటిని జగన్ కూల్చేస్తున్నారని చెప్పారు.

చైతన్యరథం

# అదే ఉత్సాహం... అదే దూకుడు!

**విజయవంతంగా నెలరోజులు పూర్తిచేసుకున్న యువగళం - నేడు 400 కిలోమీటర్ల మైలురాయి చేరుకోనున్న యువనేత**











రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచకపాలనపై గళమెత్తుతూ టిడిపి యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర మంగళవారంతో నెలరోజులు పూర్తిచేసుకుంది. 30వరోజు పాదయాత్ర పూర్తయ్యే సమయానికి 397.3 కిలోమీటర్లకు చేరుకుంది. బుధవారం ఉదయం యువగళం పాదయాత్ర 400 కిలోమీటర్లు పూర్తిచేసుకుంది. ముందుగా నిర్ణయించిన ప్రకారం రోజుకు సగటును 10కిలోమీటర్లు పాదయాత్ర



నిర్వహించాల్సి ఉండగా. తొలి నెలరోజుల్లో రోజుకు 13కిలోమీటర్లకు పైగా యువనేత యాత్ర సాగింది. 30వరోజు పాదయాత్ర... చంద్రగిరి నియోజకవర్గం మామండూరు విడిది కేంద్రం నుండి పాదయాత్ర ప్రారంభమైంది. మామండూరు గ్రామ ప్రజలు యువనేతకు హారతులు ఇచ్చి, స్వాగతం పలికారు. నడింపల్లి గ్రామ ప్రజలు యువనేతకు నీరాజనాలు పట్టారు. ఎం.కొంగరవారిపల్లి వద్ద గ్రామస్తులు లోకేష్ ను ఘనంగా తమ గ్రామంలోకి స్వాగతించారు. మరవపల్లి గ్రామస్తులు యువనేతకు గజమాలతో స్వాగతం పలికారు. కాశిపెంట్ల గ్రామంలోని హెరిటేజ్ కంపెనీ ఉద్యోగులు యువనేతకు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. సిబ్బందిని యువనేత ఆప్యాయంగా పలకరించారు.



కాశిపెంట్ల, ముంగిళిపట్టు గ్రామం వద్ద పాదయాత్ర 30వరోజు సందర్భంగా గ్రామస్తులు 30 నెంబరు ఆకృతితోగల కేకును యువనేతతో కట్ చేయించారు. పనపాకం గ్రామ శివార్లలో జాతీయ రహదారిపై పూలతో అలంకరించిన భారీస్వాగత ద్వారం. ఏర్పాటుచేసి యువనేతను స్వాగతించారు. గాదంకి టోల్ ప్లాజా వద్ద మురుగన్ కేఫ్ లో యువనేత తేనీరు సేవించి, షాపు యజమానితో సరదాగా ముచ్చటించారు. పనపాకం గ్రామస్తులు మార్గమధ్యంలో యువనేత లోకేష్ ను కలిశారు. పనబాకం నుంచి కోనంగివారిపల్లి మధ్యలో ఉన్న సుమారు 2.5 కిలోమీటర్ల జాతీయ రహదారి మరమ్మతులకు నోచుకోక అధ్వాన్నంగా తయారైంది. వైసిపి అధికారంలోకి వచ్చాక ఈరోడ్డుపై గుప్పెడు మట్టికూడా వేయలేదని గ్రామస్తులు వాపోయారు. గోతులను తప్పించే క్రమంలో వాహనాలను యాక్సిడెంట్ లకు గురై అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఖజానా నింపుకోవడంపై పూడ్చేశ్రద్ధ ముఖ్యమంత్రికి రోడ్లపై లేదని గ్రామస్తుల ఆవేదన వ్యక్తంచేశారు.





పాదయాత్ర ప్రారంభంలో మామండూరు విడిదికేంద్రంలో రజకులతో యువనేత సమావేశమై వారి సాదకబాధలు తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజన విరామ సమయంలో కాశిపెంట్లలో మహిళలతో యువనేత ముఖాముఖి సమావేశమయ్యారు. ప్రజల ఆశీస్సులతో యువగళం పాదయాత్ర రెట్టించిన ఉత్సాహంతో ముందుకు సాగుతుండటంతో పార్టీ శ్రేణులు ఆనందోత్సాహాలు వ్యక్తంచేస్తున్నాయి.







చైతన్యరథం

https://www.telugudesam.org/



ప్రజాస్వామ్యంగా హక్కుల కోసం పోరాడుతున్న టీచర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉన్నత విద్యావంతులైన నిరుద్యోగులను వేధిస్తూ ఈ ప్రభుత్వం వికృతమైన ఆనందం పొందుతుంది.

– పల్లా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే

# ఓటు అనే ఆయుధంతో రాక్షస పాలనకు బుద్ధి చెప్పాలి: గొల్లపల్లి



ఓటు అనే ఆయుధంతో ఈ రాక్షస ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. ముందుగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రచార పత్రలను బత్తుల తాతయ్య బాబు తో కలసి మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు ఆవిష్కరించారు. అనంతరం నియోజకవర్గ ఇంచార్జి బత్తుల తాతయ్య బాబు అధ్యక్షతన, బుచ్చియ్యపేట మండలం, వడ్డాది గ్రామంలో జరిగిన సమావేశంలో ఎన్నికల పరిశీలకులు మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నీ వ్యవస్థలు సర్వనాసం అయిపోయాయి. రాష్ట్రంలో అన్నీ వర్గాల ప్రజలు కష్టాలలో ఉన్నారని అన్నారు. ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తూ రాష్ట్రాన్ని దోచుకు తింటున్నారని, ఇటువంటి దుర్మార్గపు పరిపాలన గతంలో ఎన్నడూ చూడలేదని అన్నారు. తెలుగుదేశం పార్టీ తరపున ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్ధిగా పోటీ చేయుచున్న డాక్టర్ వేపాడ చిరంజీవిరావు మంచి వ్యక్తి అన్నారు. విద్యావంతుడని, ప్రజల కష్టాలలో తోడుగా నిలిచే వ్యక్తని, అటువంటి గొప్ప మనసు ఉన్న వాడి గెలుపునకు ప్రతీ ఒక్కరూ కృషి చెయ్యాలని మాజీమంత్రి గొల్లపల్లి అన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ పాసి త్రినాధ్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల పరిశీలకులుగా దాట్ల సుబ్బరాజు



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు అనకాపల్లి ఎమ్మెల్సీ ఎలక్షన్ పరిశీలకులుగా దాట్ల సుబ్బరాజు నియమించారు. టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుతో కలిసి ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమలో బాగంగా పరిశీలకులు ముమ్మిడివరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, మాజీ శాసన సభ్యులు దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ తమ అమూల్యమైన ఓటు వేపాడ చిరంజీవిరావుకి వేసి ఆయనను గెలిపించాలని కోరారు.

అలాగే టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేయడానికి ఎమ్మెల్సీగా పోటీ చేయాలని నిర్ణయించుకున్నాను కనుక తమ విలువైన ఓటును నాకు వేసి నన్ను గెలిపించాలని కోరారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవిరావుకు కండువా వేసి సమావేశం ప్రారంభించారు.

## వేపాడను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



తెదేపా ఎమ్మెల్సీ అభ్యర్థి డా. వేపాడ చిరంజీవిరావుని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రాడ్యుయేట్ ఓటర్లు అందరికి పొలిట్ బ్యూరోసభ్యులు విన్నవించారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పార్టీ కార్యాలయం అశోక్‌బంగ్లాలో పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్ర రావు, బండారు సత్యనారాయణ మూర్తి, కోండ్రు మురళీ మోహన్, పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది.



## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో రావి వెంకటేశ్వరరావు

భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు, ఎమ్మెల్సీ ఎన్నిక భీమిలి నియోజకవర్గ పర్యవేక్షకులు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు కలిసి ప్రచారం నిర్వహించారు. ఓటర్ మహాశయుల ఇళ్లకు వెళ్లి తమ మొదటి ప్రాధాన్యత ఓటు టిడిపి బలపరిచిన అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవిరావుకి ఒకటో నెంబర్ ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించి కరపత్రాలను అందించడం జరిగింది.

## మేధావులు, విద్యావంతులు ఓటును సద్వినియోగపరుచుకోవాలి : గద్దె రామ్మోహన్



ఉత్తరాంధ్ర పట్టభద్ర ఎన్నికల్లో మేధావులు, ఉన్నత విద్యావంతులు ఓటు హక్కును సద్వినియోగ పరుచుకోవాలని విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు పిలుపునిచ్చారు. నాలుగు సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి అరాచకం, అవినీతి పాలనకు చరమగీతం పాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా విశాఖ పార్లమెంటరీ టిడిపి అధ్యక్షులు మాజీ శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావుతో పలువురు గ్రాడ్యుయేట్లను కలిసి తెలుగుదేశం అభ్యర్థి శ్రీ వేపాడ చిరంజీవిని అత్యధిక ఓట్లతో గెలిపించాలని అభ్యర్థించారు. తదనంతరం గాజువాక పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రజలను అప్పుల పాలు చేసి, తన గొప్పల కోసం నవ్యాంధ్రప్రదేశ్ ‌కు నాశనం చేశారని అన్నారు. ఈ సందర్భంగా 71 వ వార్డు, శ్రీనగర్ వద్ద గ్రాడ్యుయేట్స్ సమావేశం నిర్వహించి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గెలిపించాలని కోరారు.



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ టిడిపి అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకి తమ అమూల్యమైన ఓట్లను మొదటి ప్రాధాన్యతగా వేయాలని స్థానిక టిడిపి ఇంఛార్జ్ కూన రవికుమార్‌తో కలసి ఉపాధ్యాయులను అభ్యర్థించిన ఎన్నికల పరిశీలకులు కొత్తపేట మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు పరిచయ కార్యక్రమం మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడి నివాసంలో జరిగింది. ఎన్నికల పరిశీలకుడు, కాకినాడ మాజీ మేయర్ బి.ఎస్.ఎస్. సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న టిడిపి అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డికి మద్దతు ఇద్దాం. మొదటి ప్రాధాన్యత ఓటును రామగోపాల్ రెడ్డికి వేసి గెలిపిద్దాం.

- పరిటాల సునీతమ్మ, మాజీ ఎమ్మెల్యే

# భూమిరెడ్డికి ఓటెద్దాం.. జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెబుదాం!



పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి జగన్ ప్రభుత్వానికి తగిన బుద్ధిచెప్పాలని ఉపాధ్యాయులను టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి కోరారు. అనంతపురం జిల్లా శెట్టూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్, కేజీబీవీ స్కూల్ . పెరుగుపాళ్యం జిల్లా పరిషత్ పాఠశాల, తిప్పనపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాల, కనుకూరు ఉన్నత పాఠశాల, మాకోడికి ఉన్నత పాఠశాలల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, సీనియర్ నాయకుడు చౌళం మల్లికార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం మాట్లాడుతూ ఉపాధ్యాయుల పట్ల, నిరుద్యోగుల పట్ల జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి ప్రథమ (1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అందుకు ఉపాధ్యాయులు, పట్టభద్రులు మరి కొంతమందికి తెలియజేసి ఓటు వేయించాలని అభ్యర్థించారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో భూమిరెడ్డిని గెలిపించండి



మైదుకూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు దువ్వూరు మండలం చింతకుంట పంచాయతీలోని గ్రామాలలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బోరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం చేస్తూ మీ అమూల్యమైన ఓటును భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి ఒకటో ప్రాధాన్యత ఓటుగా వేసి వేయించి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని గెలిపించాలని శాసనమండలి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్స్‌ని కోరారు. క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ రెడ్డి,యూనిట్ ఇంచార్జ్ హుస్సేన్ సా,భాస్కర్ రెడ్డి, గంగాధర్, బాబు,రమణయ్య,రమేష్,రాజశేఖర్ రెడ్డి, ఐ టీడీపీ మధు పాల్గొన్నారు.

# అఖండ మెజారిటీతో భూమిరెడ్డిని గెలిపించుకుందాం

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలుపు అందించాలని సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నియోజకవర్గం ఇంచార్జి పార్థసారథి కోరారు. పెనుకొండ నియోజకవర్గం, నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో పార్థసారథి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థిని అఖండ మెజార్టీతో గెలిపిద్దాం.ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, అన్ని వర్గాలను మోసం చేస్తున్న ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే సమయం వచ్చింది అని జగన్ రెడ్డి మోసాలను ప్రజలకు తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ



కార్యక్రమంలో నియోజకవర్గం అబ్జర్వర్ నరసింహులు యాదవ్,పట్టణ అధ్యక్షులు, మండల కన్వీనర్, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్ లు, మాజీ వార్డ్ మెంబర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కడప టౌన్ కరెంటు ఆఫీస్‌లో ఎమ్మెల్సీ. అభ్యర్థి రాంగోపాలరెడ్డికి మెదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ప్రచారం నిర్వహించిన టీడీపీ స్టేట్ క్రిస్టియన్ సెల్ వైస ప్రెసిడెంట్.



పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమి రెడ్డి రాంగోపాలరెడ్డి ఓడిసి మండలం కొండకమర్ల గ్రామంలో హైస్కూల్లో ప్రచారం మొదలుపెట్టిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిని గెలిపిద్దాం. సైకిల్ పాలనకు శ్రీకారం చుడదాం.



రాప్తాడు నియోజకవర్గం,చెన్నేకొత్త పల్లి మండలం.పులేటిపల్లి గ్రామంలో. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న తెదేపా అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డికి మద్దతుగా ప్రచార కార్యక్రమంలో పాల్గొని మొదటి ప్రాధాన్యత ఓటును రామ గోపాల్ రెడ్డికి వేసి గెలిపించాలని కోరుచున్న పరిటాల సునీతమ్మ.

# బాబావలికి ఆర్థిక సాయం చేసిన రామలింగారెడ్డి, కేశవ్‌రెడ్డి





శింగనమల నియోజకవర్గం, బుక్కరాయసముద్రం మండలం. జన చైతన్య నగర్ కాలనీ యందలి టిడిపి కుటుంబ సభ్యులు షేక్ బాబావలి అనారోగ్యంతో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా తెలుగు దేశం పార్టి నాయకులు, మాజీ జెడ్పిటిసి రామలింగారెడ్డి ఆస్పత్రికి వెళ్లి పరామర్శించి, వైద్య ఖర్చులకు గాను రూ. 5 వేల ఆర్థిక సాయం అందించారు. అంతేకాక శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి ఆస్పత్రికి వెళ్లి పరామర్శించి, వైద్య ఖర్చులకు గాను రూ .5వేల ఆర్థిక సాయం అందించారు. షేక్ బాబావలి ఆర్థిక పరిస్థితులు తెలుసుకొని స్పందించి ఆర్థిక సాయం అందించిన రామలింగారెడ్డికి, కేశవ్‌రెడ్డికి అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి పూల బాబా ఫక్రుద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు.



నంద్యాల బాల అకాడమీ స్కూల్లో గ్రాడ్యుయేట్ ఓటు కలిగి ఉన్న ఓటర్స్ తో మాట్లాడి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేస్తున్న భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



ముఖ్యమంత్రి జగన్ నియంతలా పాలన సాగిస్తున్నారు. సీఎంను గద్దె దింపే వరకు పోరాటం. చట్టాలను గౌరవించకుండా ప్రతిపక్ష పార్టీల పర్యటనలు అడ్డుకోవటమే పనిగా ప్రభుత్వం పెట్టుకుంది.

- శ్రీరాం తాతయ్య, మాజీ ఎమ్మెల్యే

# బీసీల సంక్షేమం టిడిపితోనే సాధ్యం : బోండా



ఇటీవల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎన్నికైన లుక్కా సాయిరాం గౌడ్‌కి అభినందన సభ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ పొలిట్బ్యూరో సభ్యులు, సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వర రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయి రామ్ గౌడ్ ను ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం బోండా ఉమ గారు మాట్లాడుతు తెలుగుదేశం పార్టీ బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించిన పార్టీ అని, బీసీలను గుర్తించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు.ఆరోజు తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రతి బీసీ కుటుంబానికి వారి ఇంట్లో వివాహానికి ఆర్థికంగా లక్ష రూపాయలు ఇచ్చి ఆదుకున్నటువంటి ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని , బీసీ విద్యార్థులకు స్కాలర్షిప్లు విదేశీ విద్య, బీసీల సంక్షేమానికి నిధులు కేటాయించిన ఘనత నారా చంద్రబాబు నాయుడుకే తప్ప ఇంకెవరికి సాధ్యం కాదని చెప్పారు. ఈరోజు ఈ వైసీపీ ప్రభుత్వం బీసీలకు 56 కార్పొరేషన్లు వేసామని పేరుకి ప్రకటించారే తప్ప నిధులు కేటాయించలేనటు వంటి ప్రభుత్వం అని ఈరోజు ప్రతి ఒక్క బీసీ నాయకుడు గమనించాలి అని ఆవేదన వెలిబుచ్చారు. రాబోయేటువంటి ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి రాష్ట్ర మొత్తం ఏకమై అధిక మెజారిటీతో గెలిపించి ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పుతారని మరలా తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించవలసినటువంటి అభివృద్ధి సంక్షేమాన్ని బీసీ ఎస్టీ, ఎస్సీ నిధులు కేటాయిస్తామని స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో అరాచక పాలన : దేవినేని ఉమ



రాష్ట్రంలో ఆరాచక పాలన సాగుతోందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు ఆరోపించారు. సోమవారం ఒంగోలులో పర్యటించారు. తూర్పు రాయలసీమ (ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, టీడీపీ బలపరచిన డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఖరితో అన్ని వర్గాలు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కక్షపూరిత పాలన సాగుతోందని ఆరోపించారు. ప్రజాస్వామ్య విలువలు కనుమరుగయ్యాయని ఆవేదనవ వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ బలపరచిన శ్రీకాంత్ ను గెలిపించాలని కోరారు. కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పాల్గొన్నారు.

# అన్నదాతలను సత్వరమే ఆదుకోవాలి : శ్రీరాం తాతయ్య



రైతులకు సత్వరమే నీటిని వదిలి రైతాంగాన్ని ఆదుకోవాలని టిడిపి జాతీయ కోశాధికారి జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గ జగ్గయ్యపేట మండలంలో గండ్రాయి, మల్కాపురం గ్రామాలు, వత్సవాయి మండలంలో మంగొల్లు గ్రామాలలో శ్రీరాం రాజగోపాల్ తాతయ్య రైతు సంఘం నాయకులు,రైతులతో కలిసి బ్రాంచి కెనాల్ పై పర్యటించి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా తాతయ్య గారు మాట్లాడుతూ సాగునీరు అందించి రైతులను ఆదుకోవడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.

# టిడిపి అధికారంలోకి రావడం ఖాయం : వైవి ఆంజనేయులు



రాష్ట్రంలో రాక్షస పాలన అంతమొందించి తెదేపా అధికారంలోకి రావటం ఖాయమని , ఇక ఎవరు ఆపలేరని సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే వై వి ఆంజనేయులు పేర్కొన్నారు . సోమవారం రాత్రి మండలంలోని గోరంట్ల గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు ,ఇబ్బందులు అడిగి తెలుసుకుంటూ..జగన్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. వై వి మాట్లాడుతూ మూడున్నరేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయ్యిందన్నారు. అధికార పార్టీకి చెందిన సర్పంచులే రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నారన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



## అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి కమిటీ

మొగల్రాజపురంలోని బోండా ఉమామహేశ్వరరావు కార్యాలయం వద్ద సెంట్రల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అంగన్వాడి విభాగం కమిటీని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సెంట్రల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు ప్రకటించారు. ఈ కమిటీకి అధ్యక్షురాలుగా గులివిందల లీలావతి, ప్రధాన కార్యదర్శిగా దూడల పద్మ ను 27 మందితో నూతన కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా బోండా ఉమ మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలు అంగనవాడి కేంద్రాలకు ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేలా కృషి చేయాలని అలాగే మహిళలను ఐక్యం చేసుకొని రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అంగన్వాడి స్కూళ్లలో పౌష్టిక ఆహారాన్ని గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు సాఫీగా సరఫరా అయ్యేలా చూసే బాధ్యత అంగనవాడి విభాగం మీద ఉందని అన్నారు.



పత్తిపాడు నియోజకవర్గ సమన్వయ కమిటీ మీటింగ్ గుంటూరు పార్టీ ఆఫీసులో నియోజకవర్గ కోఆర్డినేటర్ పెదరత్తయ్య గారి అధ్యక్షతన ఈరోజు జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న పత్తిపాడు నియోజకవర్గ పరిశీలకులు భీమనేని వందనా దేవి సమన్వయ కమిటీ సభ్యులు.



మచిలీపట్నం నియోజవర్గ కార్యాలయం నందు మాజీ మంత్రి పోలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర ఏర్పాటుచేసిన నియోజవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న ముఖ్య అతిథిగా కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు.

దక్షిణ కోస్తా

చైతన్యరథం

https://www.telugudesam.org/

"తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌ని మార్చి 13 న జరిగే ఎన్నికల్లో మొదటి ప్రాధన్యత ఓటు వేసి, వేయించి గెలిపించాలి. కలిసి కట్టుగా కృషి చేద్దాం. వైసిపిని తరిమికొడదాం.
- బొల్లినేని వెంకట రామారావు, ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే



# నిరుద్యోగి ఓటు వైసిపి గుండెల్లో తూటా కావాలి : ధర్మవరం



ప్రతి నిరుద్యోగి ఓటుని వైసిపి ప్రభుత్వ గుండెల్లో తూటాగా మారాలని టిడిపి నెల్లూరు నగర అధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు పిలుపునిచ్చారు. క్లస్టర్ 47వ డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ ధర్మవరం గణేష్ కుమార్ డివిజన్ లో ఉన్న ఉద్యోగులు. ఉపాధ్యాయులకు గిడ్డంగి వీది , రాజేంద్ర నగర్. కామాటి వీదిలో.తూర్పు రాయల సీమ పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించినారు. ధర్మవరం సుబ్బారావు మాట్లాడుతూ 2లక్షల ఉద్యోగాలు. జాబ్ క్యాలెండర్ అని రాష్ట్ర యువతకు ఇచ్చిన హామిలన్ని జగన్ తుంగలో తొక్కేసారు. అక్రమ కేసులతో యువత గొంతులు నొక్కే సారు. నిరుద్యోగంతో ఆత్మహత్యలు చేసుకున్న వారి ఆత్మకు శాంతి చేకూరలంటే . వారి గళాన్ని వినిపించాలంటే మార్చి నెలలో 13 వ తేదీన ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎలక్షన్‌లో తూర్పు రాయలసీమ టిడిపి బలపరిచిన అభ్యర్థి డా. కంచర్ల శ్రీకాంత్‌ని. మొదటి ప్రాధన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో ఓటు హక్కుధారుడిగా మన అభ్యర్థిని గెలిపించా లని కోరారు. నకిలీ మద్యం కేసులో నిందితునిగా ఉన్న పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి వైసీపీ పట్టభద్రుల అభ్యర్థా. ఇలాంటి వారికి మనం ఓటు వేయాలా అని ప్రతి ఒక్కరు ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గణేష్ కుమార్ , ప్రధాన కార్యదర్శి కల్వకుంట భాస్కర్ . చంద్రశేఖర్ అద్దంకి . షేక్ బాబు , టీడీపి కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి. మీ జిల్లా. నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

## మొదటి ప్రాధాన్యత ఓటు వేసి శ్రీకాంత్‌ను గెలిపించండి



రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కలిసి టిడిపి అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి అభ్యర్థించారు. మార్కాపురం మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకులు మార్కాపురం మండలంలోని నాయుడుపల్లి, మన్నవారి పల్లి గ్రామలలో పర్యటించి మార్చి నెలలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రచారం నిర్వహించారు. తూర్పు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి. క్లస్టర్ ఇంచార్జి తాండ్ర వెంకటేశ్వర్లు. యూనిట్ ఇంచార్జులు మాలపాటి వెంకట రెడ్డి, తిరుమలరెడ్డి వెంకటరెడ్డి. కందుల శ్రీనివాస్‌రెడ్డి, వల్లపనేని సుబ్బారావు. గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.



కనిగిరి, వెలిగండ్ల టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికలపై నాయకులతో మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్చార్జ్ డా. ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి చర్చలు జరిపారు.



నెల్లూరు సిటీ నియోజకవర్గం 16. 44, 45 డివిజన్లలో ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేశ్వర్లు తదితరులు.



నెల్లూరు రూరల్ పరిధిలోని 29వ డివిజన్‌లో రాజానాయుడు ఆధ్వర్యం లో జరిగిన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఆలపాటి రాజా, అబ్దుల్ అజీజ్ తదితరులు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీకాంత్‌ను ఓటు వేసి గెలిపించాలి : సోమిరెడ్డి

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గ ముఖ్యనేతల సమీక్ష తూర్పు రాయలసీమ శాసన మండలి ఎన్నికల సన్నాహక సమావేశం రాజుపాలెంలో జరిగింది. పొలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పాల్గొన్న తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్. కంచర్ల శ్రీకాంత్ మార్చి 13 న జరిగేఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధన్యత ఓటు వేసి గెలి పించాలని కోరారు.ఈ సమావేశంలో మాజీ మంత్రి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నెల్లూరు జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్ దామచర్ల కోవూరు నియోజకవర్గ ఇంచార్జి పొలంరెడ్డి దినేష్ రెడ్డి. పెద్ద సంఖ్యలో క్లస్టర్ ఇంచార్జ్‌లు , మండల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు హాజరయ్యారు. అందరూ సమిష్టిగా పని చేసి కంచర్ల శ్రీకాంత్ శాసన మండలి పంపించాలని పిలుపునిచ్చారు.





పొదిలి మండల టిడిపి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు మండలం లోని మూగచింతల, సలకనుతల, ఓబులక్కపల్లి గ్రామాలలో పర్య టించి వచ్చే నెలలో జరగనున్న తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను కలిసి టిడిపి అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు.మండల టిడిపి అధ్యక్షులు మీగడ ఓబుల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీనివాసులు,పాశం నరసింహారావు, పాల్గొన్నారు.



నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు జరిగిన ఉదయగిరి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న నెల్లూరు జిల్లా పట్టబద్రుల ఎన్నికల కోఆర్డినేటర్ దామచర్ల సత్య, ఉదయగిరి మాజీ శాసనభ్యులు బొల్లినేని రామారావు, పట్టభద్రుల ఎన్నికల నియోజకవర్గ కోఆర్డినేటర్. తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఇంటింటికి విస్తృత ప్రచారం



తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా.కంచర్ల శ్రీకాంత్ గెలుపునీ కాంక్షిస్తూ నెల్లూరు పార్లమంట్, కందుకూరు నియోజకవర్గం లో నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని మండలాలలో ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ ప్రక్రియ లో వేగం పెంచారు . ఇంచార్జ్ శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు ఉలవపాడుమండలం, పెదపట్టపాలెం నందు పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి విజయం కాంక్షిస్తూ ఇంటింటికి తిరుగుతూ పట్టభద్రులను ఓటు అభ్యర్థించారు . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాచగర్ల సుబ్బారావు, రాచగర్ల శివ,సుదర్శి శ్రీను, రఘు,వాసు,కుపిలి అంకయ్య, కొల్లి రమణ, తదితర నాయకులు ,కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/



టీడీపీ మద్దతుతో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలి.

- వైకుంఠం ప్రభాకర్ చౌదరి, మాజీ ఎమ్మెల్యే

## కంచర్ల శ్రీకాంత్ గెలుపుకై ప్రచారం



తెలుగుదేశం పార్టీ తూర్పు రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి ఎంఎల్‌సి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ ని గెలిపించాలని తంబళ్లపల్లె నియోజకవర్గం ఇంచార్జీ , మాజీ ఎంఎల్ఏ జి. శంకర్ యాదవ్ ఆదేశాల మేరకు బి. కొత్తకోట లో ఓటర్లను కలిసి అభ్యర్థించడమైనది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణస్వామి రెడ్డి, మాజీ సర్పంచ్ కుడుము శ్రీనివాసులు, జిల్లాఎగ్జిక్యూటివ్, మెంబర్, సుకుమార్, రాష్ట్రమైనారిటీసెల్, కార్యదర్శి మస్తాన్, పట్టణ అధ్యక్షులు బంగారు వెంకటరమణ, మాజీ ఉపసర్పంచ్, పాగొండ, షమీ వెల్లా, రియాజ్ అలీ, క్లస్టర్ ఇంచార్జీ, కంటిప్రసాద్, బూర్లపల్లి, వెంకటరమణారెడ్డి, దేవుడునాగరాజు, గంజిమోహనా తదితరులు పాల్గొన్నారు.

## యువగళాన్ని వినిపిద్దాం




కళ్యాణదుర్గం నియోజకవర్గం, బ్రహ్మ సముద్రం మండలం , నాగిరెడ్డి పల్లి గ్రామం, తెలుగుదేశం పార్టీ నియోజవర్గ ఇంఛార్జి మాదినేని ఉమామహేశ్వర నాయుడు ఆదేశాల మేరకు టిడిపి మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు అధ్వర్యంలో వివిధ గ్రామాల్లో జెడ్పీ హెచ్. ఎంపి యూపీ ప్రభుత్వ పాఠశాలల్లో పట్టభద్రులను, ప్రభుత్వ ఉపాధ్యాయులను కలిసి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి తరవున పోటీ చేయుచున్న భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మొదటి (1) ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పట్టభద్రుల, నిరుద్యోగుల, ప్రయివేటు ఉద్యోగుల సమస్యలను శాసన మండలిలో వినిపించే విధంగా చేయాలని పట్టభద్రులను మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు అభ్యర్థించారు.

## తంబళ్లపల్లెలో కంచర్ల శ్రీకాంత్‌కి మద్దతుగా ప్రచారం



తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంధార్జి మాజీ శాసన సభ్యులు శంకర్ యాదవ్ ఆదేశాల మేరకు తంబళ్లపల్లె మండలంలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌కి మద్దతుగా తంబళ్లపల్లె మండల అధ్యక్షుడు రెడ్డెప్ప రెడ్డి, తంబళ్లపల్లె నియోజకవర్గ పరిశీలకులు రెడ్డి వారి గురవారెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మండల నాయకులకు ఎన్నికల అవగాహన సదస్సు నిర్వహించి, తెలుగు దేశం అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జి బేరి శ్రీనివాసులు, తెలుగు యువత గంగరాజు, వీర ఆంజనేయులు, రమణా రెడ్డి, ఎక్స్ జెడ్పీటీసీ రామచంద్ర, నరసింహులు, సుధాకర్ కోటాల, మ్యూజికల్ శివ తదితరులు పాల్గొన్నారు.

## కుందుర్పిలో జోరుగా ప్రచారం




అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గం, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గౌ॥ శ్రీ మాదినేని ఉమామహేశ్వర నాయుడు గారి సూచనల మేరకు, మండల కేంద్రమైన కుందుర్పిలో మంగళవారం నాడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ప్రాథమికోన్నత, స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, గురుకుల పాఠశాల, కస్తూరిబాగాంధీ విద్యాలయం, ఋషిడిగ్రీ కాలేజ్, తదితర సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, ప్రైవేట్ ఉద్యోగులను కలిసి స్థానిక టీడీపీ నాయకులు ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారాన్ని చురుగ్గా కొనసాగించారు. సమస్యలపై నిరంతరం పోరాడుతున్న టీడీపీ మద్దతుదారుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ని ఓటువేసి గెలిపించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

## కంచర్ల శ్రీకాంత్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం



టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గూటూరు మురళీకన్నబాబు ఆదేశాలమేరకు అనుమసముద్రం పేట మండలం కుప్పూరుపాడు పంచాయతీ, కొండమీద కొండూరు పంచాయతీ నందు మండల టీడీపీ అధ్యక్షులు అబ్బూరి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్‌లను కలసి మొదటి ప్రాధాన్యత ఓటును శ్రీ కంచర్ల శ్రీకాంత్ గారికి వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుప్పూరుపాడు గ్రామ నాయకులు చౌటురు సురేష్, సర్పంచ్ మహేష్,తలపనేని రాజా, కొండమీద కొండూరు గ్రామ నాయకులు యల్లారెడ్డి, సుధాకర్ బాబు, విరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



పులివెందుల నియోజకవర్గంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను అభ్యర్థించిన ఎమ్మెల్సీలు బీటెక్ రవి,మంతెన సత్యనారాయణ రాజు ,ఇతర టీడీపీ నాయకులు, కార్యకర్తలు.



## భూపాల్‌రెడ్డి గెలుపుకై ప్రచారం

గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ శాసనసభ్యులు అనంతపురం ఇంచార్జ్ ప్రభాకర చౌదరి ఆదేశాలతో క్లస్టర్ ఇంచార్జు దేవర్ల మురళి అధ్వర్యములో 47వ డివిజనులోని దలవాయి రమాదేవి, దలవాయి వెంకటరమణ అధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రాంభూపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించమని ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో45 డివిజన్ నగర అధ్యక్షులు సిమెంట్ పోలన్న జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు వెంకటేష్ ఐ టిడిపి నగర ప్రధాన కార్యదర్శి మంజునాథ్ తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.



## భూమిరెడ్డిని గెలిపించుకుందాం

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంతకల్లు నియోజకవర్గం ఇంధార్జ్, మాజీ శాసన సభ్యులు ఆర్ జితేంద్ర గౌడ్ ఆదేశాల మేరకు గుంతకల్లు పట్టణంలోని 14వ వార్డు నందు వార్డు పట్టభద్రులను ఓటు అభ్యర్థించి మీ అమూల్యమైన మొదటి (1) ప్రాధాన్యత ఓటును భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ఆర్ పవన్‌కుమార్ గౌడ్, అనిల్ కుమార్‌గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ హనుమంతు, యూనిట్ ఇన్చార్జులు గిడ్డయ్య ఫ్రూట్ మస్తాన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం



ఎన్నికలు ఎప్పుడు జరిగినా అధికారంలోకి రానున్న చంద్రన్న నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పారదర్శకమైన డిజిటల్ విధానాలతో మెరుగైన సేవలందిస్తుందని రాష్ట్ర ప్రజలకు మాట ఇస్తున్నాను.

– నారా లోకేశ్, టీడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

https://www.telugudesam.org/

## కార్పొరేషన్ల నిధులూ దారి మళ్ళాయి: జితేంద్ర గౌడ్



నిరుద్యోగ యువతకు రుణాలు అందించే ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ కార్పొరేషన్ల నిధులను వైసిపి ప్రభుత్వం దారి మళ్లించి వారినీ దగా చేసిందని గుంతకల్లు నియోజక వర్గం టిడిపి ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ ఆరోపించారు. గుంతకల్లు మండల పరిధిలోని మల్లేని పల్లి, దోనిముక్కల గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిరుద్యోగులకు ఉపాధి కోసం రుణాలను అందించే కార్పొరేషన్ల నిధులను దారి మళ్లించి వారిని దగా చేసిందన్నారు. అనంతరం గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మల్లెనిపల్లి గ్రామం సర్పంచ్ శ్రీరాములు ఆధ్వర్యంలో వైసిపికి చెందిన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన పది కుటుంబాలు జితేంద్ర గౌడ్ సమక్షంలో టిడిపిలోకి చేరారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన తెలుగు యువత



కనిగిరి నియోజకవర్గం కనిగిరి మండలంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి తెలుగు యువత ఆధ్వర్యంలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి కంచన శ్రీకాంత్ ని గెలిపించవలసిందిగా కోరుతూ కరపత్రాలు అందజేశారు. అంతేకాకుండా జగన్ అధికారం మాటున చేసే రాజకీయాలను ప్రజలకు వివరించారు. చంద్రబాబు గెలిపించుకునే బాధ్యత యువతదే అని ప్రచారం చేశారు.

## టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని బలపరచండి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఎంపిక చేసిన అభ్యర్థులను బలపరచాలని మంగళవారం టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు కర్నూలులో కరపత్రాలను విడుదల చేశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ, స్థానిక సంస్థలకు చంద్రబాబు ప్రకటించిన అభ్యర్థులను ఆదరించాలని కోరారు. ఒక ఛాన్స్ అంటూ రాష్ట్రాన్ని అధోగతి పాలుచేసిన జగన్ నమ్మొద్దు అంటూ మరో అవకాశం ఇవ్వకుండా టీడిపి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ హయాంలో రైతుల పతనం: గద్దె ప్రసాద్



కృష్ణాజిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గద్దె ప్రసాద్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పీఎం కిసాన్‌ను జగన్ పీ.ఓ. ఇస్తున్నట్టుగా నమ్మిస్తున్నాడని, ఇప్పటికే రైతుల ఖాతాలో కేంద్ర ప్రభుత్వం జమ చేసిందని అన్నారు. దీనికోసం రాష్ట్ర ప్రజల సొమ్మును కోట్లాది రూపాయలు దుబారా చేస్తూ తెనాలిలో సభ, ప్రచార ఆర్భాటాలు, పేపర్ యాడ్స్, రోడ్డుకి ఇరువైపులా భారీ కేట్లు పెట్టి ఎంత సాధిస్తారు జగన్ అని ప్రశ్నించారు. జగన్ ప్రచార ఆర్భాటం పరాకాష్టకు చేరింది అన్నారు. జగన్ హయాంలో రైతు పతన వ్యవస్థకు చేరాడు అన్నారు. అన్నం పెట్టే రైతన్నల మీద కూడా అక్రమ కేసులు పెట్టి, అరెస్టు చేయించిన ఘనుడు జగన్ అన్నారు.

గత చంద్రబాబు హయాంలో రైతులకు పంటల బీమా సౌకర్యం కల్పించామని, ఇన్పుట్ సబ్సిడీ రైతులకు అందించామని, ఎరువులు- విత్తనాలు సబ్సిడీ ద్వారా రైతులు అందించామని,తడిసిన ధాన్యాన్ని రైతు దగ్గర నుండి ప్రతి గింజని కొని వారిని ఆదుకున్నామని,రైతులకు రుణమాఫీ చేసి రాష్ట్రంలోని కొన్ని లక్షల మంది రైతులు జీవితాల్లో ఆనందం నింపామని, గ్రామాలలోని రైతులకు సబ్సిడీతో కూడిన ట్రాక్టర్లు అందించిన ఘనత చంద్రబాబుది అన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తిచేసి కాలువల చివరి వరకు నీరందించిన ఘనత చంద్రబాబుది అని, పోలవరాన్ని 73% పూర్తి చేస్తే జగన్ పాలన తర్వాత దాన్ని రివర్స్ ట్రెండింగ్ పేరుతో నాశనం చేసి రాష్ట్ర రైతాంగానికి జీవనాడి లాంటి పోలవరాన్ని అటకెక్కించారన్నారు. గ్రామాలలోని రైతులకు సబ్సిడీతో కూడిన ట్రాక్టర్లు చంద్రబాబు అందించారని, పట్టిసీమను నిర్మించి రైతులకు నీళ్లు అందించిన ఘనత చంద్రబాబుదని. జగన్ సొంత జిల్లా కడపకు సాగు తాగునీరు అందించిన భగీరథుడు చంద్రబాబు అన్నారు. జగన్ ప్రభుత్వంలో అవగాహన లేని మంత్రులను పెట్టుకుని రాష్ట్రంలోని రైతుల జీవితాలతో చెలగాటంలాడుతున్నాడు అన్నారు. జగన్ ఏర్పాటు చేసిన ఆర్బికే కేంద్రాలు దళారీ కేంద్రాలుగా తయారయ్యాయని విమర్శించారు. రైతుల ఈక్రాప్ నమోదు లో కూడా దళారీ వ్యవస్థ విలయతాండవం చేస్తుందన్నారు. వైసీపీ నాయకులే దళారుల అవతారం ఎత్తి రైతులను దోచుకుంటున్నారన్నారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు స్థిరీకరణ నిధి ద్వారా సొమ్మును వెంటనే రైతులకు విడుదల చేయాలని,రైతు పండించిన ప్రతి గింజని ప్రభుత్వం కొనుగోలు చేసి వెంటనే రైతుకు డబ్బులు చెల్లించాలని, రైతులందరికీ పంట బీమా సౌకర్యం( ఇన్సూరెన్స్) వెంటనే కల్పించాలని, కౌలు రైతులను జగన్ ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని,ఆక్వా రంగంలో దళారులను అరికట్టి, ఎగుమతులు ప్రోత్సహించి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ఎక్కువగా నెలకొల్పాలని, సకాలంలో సబ్సిడీతో కూడిన ఎరువులు, విత్తనాలు రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. రాబోవు రోజుల్లో రాష్ట్రంలోని రైతాంగం ఆగ్రహానికి జగన్ ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు.

## రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమే: ఆదిరెడ్డి వాసు



పాలన చేతకాని జగన్ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్న ప్రజలు తెలుగుదేశం ప్రభుత్వం కోసం ఎదురు చూస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. రాజమండ్రి 11వ డివిజన్‌లో టీడీపీ నాయకులు కంటిపూడి రాజేంద్రప్రసాద్ తదితరుల ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మంజూరై ప్రస్తుతం కార్యరూపం దాల్చిన అభివృద్ధి పనులను పరిశీలించారు. డివిజన్‌లో ఇంటింటికి వెళ్లి ప్రజలను సమస్యలను, అలాగే జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత అభివృద్ధి పరంగా రాష్ట్రం, సంక్షేమ పరంగా ప్రజలు సంక్షోభం ఎదుర్కొంటున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వంపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా వ్యతిరేకత రోజురోజుకు పెరిగిపోతోందని, 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం ఖాయమన్నారు. ఈ మూడున్నరేళ్లలో జగన్ ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయంపై రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజానీకం తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారన్నారు.

తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గరికిన రామారావు, గోవింద రాజులు, తోట కిరణ్, అడబాల రాజా, రేగేటి సూరిబాబు, కోర్పు అచ్యుత రామారావు, అంజి, తేజ, బాబూరావు స్థానికులు పాల్గొన్నారు.

## యువతను మోసం చేసిన సీఎం జగన్

తెలుగుదేశం పార్టీ బలపరచిన పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని ఆదరించాలని ఎమ్మెల్సీ బిటీ నాయుడు, మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి కోరారు. మంత్రాలయం మండలంలోని చిలకలడోణ గ్రామంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ యల్లారెడ్డి అధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గతంలో అనేక హామీలు ఇచ్చి యువతను మోసం చేసిందని, నాలుగు సంవత్సరాలు అధికారంలో వున్నా కనీసం ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా ఉన్న ఉద్యోగులకు సరిగా జీతాలు ఇవ్వడం లేదు అని ఆరోపించారు. మనకు భవిష్యత్తులో మంచి జరగాలంటే తెలుగుదేశం పార్టీ బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ యల్లారెడ్డి, మాజీ సర్పంచ్ హనుమంతు, జిల్లా కార్యదర్శి చావిడి వెంకటేష్, వగరూరు రామిరెడ్డి, తెలుగు యువత జిల్లా మీడియా కోర్డినేటర్ విజయ రామిరెడ్డి, బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు మాధవరం అమర్నాథ్ రెడ్డి, కృష్ణా మోహన్ రెడ్డి, అబ్దుల్ సాబ్, సూగురు బాస్కర్ రెడ్డి, వట్టేప్ప గారి నరసింహులు, మాలపల్లి భీమన్న ఆదారి, చంద్ర, ఐ టీడిపి అధ్యక్షులు సల్మాన్ రాజు, నాగేష్, క్రిష్ణ, చిదానంద తదితరులు పాల్గొన్నారు

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1951



నితీష్ కుమార్ జన్మదినం. కేంద్ర మంత్రిగా పనిచేసిన ఈయన 4 పర్యాయాలుగా బీహార్ ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నారు.



## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ

### రామ బాట ముఖ్యం...

"రాముని కన్నా రామ బాట ముఖ్యం" అని రామునితోనే యుద్ధం చేసిన ఆంజనేయునిలా దుష్టశక్తి బారి నుండి అన్న గారి సిద్ధాంతాలు నిలబెట్టటం కోసం పార్టీ బాధ్యతలు చేపట్టారు మన చంద్రన్న

- టీ.డి. జనార్ధన్

బుధవారం, 1 మార్చి 2023

1923 100 2023

పుట్టినరోజు

ఎన్ టీ రామారావు

### కందలేరు



12 కి.మీ. ఎర్త్ డ్యామ్ ద్వారా 72 బిలియన్ క్యూబిక్ ఫీట్ల సామర్థ్యంతో నీటిని నిలువ చేసి నెల్లూరుకు సాగునీరు, చెన్నైకు త్రాగునీరు, అందించడం కోసం "కందలేరు" రూపకల్పన చేసిన రైతు బాంధవుడు అన్న ఎన్.టీ.ఆర్.

– టీ.డి.జనార్ధన్

శతవసంతాల యుగపురుషునికి నీరాజనం

## ఉగాది ఉత్సాహంపై సుప్రీంకోర్టు నీళ్లు

రాష్ట్ర రాజధానిపై మూడు ముక్కలాట ప్రారంభించిన జగన్ ఎప్పుడెప్పుడు విశాఖకు తరలి పోదామా అని ఆరాట పడిపోతున్నారు. ఉగాది నాటికి విశాఖ తరలిపోవాలని వైసిపి సర్కార్ ఎన్నో ప్రయత్నాలు చేస్తుంది. కనీసం సీఎం క్యాం కార్యాలయం అయినా విశాఖకు తరలించాలన్న యోచనలో సర్కార్ ఉంది. అయితే కోర్టు హెచ్చరికల వల్ల ఆ కల నెరవేరుతుందో లేదోనన్న అయోమయంలో జగన్ పడిపోయారు. 2019 డిసెంబర్ అసెంబ్లీలో బిల్లు పెట్టిన దగ్గర నుంచి విశాఖకు పరిపాలన రాజధాని తరలించాలని జగన్ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ న్యాయపరమైన చిక్కులతో వెనుకంజ వేస్తున్నారు. హైకోర్టు దీనిపై ప్రభుత్వాన్ని గట్టిగానే హెచ్చరించింది. తమ అనుమతి లేకుండా ఒక్క కార్యాలయాన్ని అయినా అమరావతి నుంచి తరలిస్తే దానిని వెనక్కు తీసుకొని రావడానికి అయ్యే ఖర్చులు మొత్తాన్ని సంబంధిత శాఖ కార్యదర్శి భరించాల్సి ఉంటుందని, వారిపైనే చర్యలు ఉంటాయని గట్టిగానే చెప్పింది. దీనితో జగన్ ఆరాటానికి బ్రేక్ పడింది. విభజన చట్టం ప్రకారం ఏర్పడిన అమరావతి రాజధానిపై రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి అధికారం లేదని హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చింది. వాస్తవానికి దీనికి ముందే అసెంబ్లీలో మూడు రాజధానులు బిల్లును ప్రభుత్వం ఉపసంహరించుకుంది. ఈ మేరకు హైకోర్టులో ఆఫిడవిట్ దాఖలు చేసింది. మూడు రాజధానుల అంశాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలనుకుంటున్న వైసిపి ఈసారి దానిపై సమగ్ర బిల్లు అసెంబ్లీలో పెడతామని మళ్లీ ప్రచారం ప్రారంభించింది. అదే విషయాన్ని అసెంబ్లీలోనూ ప్రకటించింది. హైకోర్టు తీర్పుపై ముందు అప్పీల్‌కు వెళ్ళని వైసిపి సర్కార్ చివరి రోజు రాజధానిపై నిర్ణయం తీసుకున్నే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి లేదన్న హైకోర్టు వ్యాఖ్యలపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. వచ్చే ఏడాది సాధారణ ఎన్నికలు జరగనుండటంతో ఎలాగైనా మూడు రాజధానుల నిర్ణయాన్ని అమలు చేసి చూపాలని వైసిపి తాపత్రయ పడుతోంది. మరోపక్క ఈనెల 22వ తేదీ ఉగాది పర్వదిన సందర్భంగా సీఎం క్యాం కార్యాలయాన్ని అయినా విశాఖలో ప్రారంభించడం ద్వారా పరిపాలన రాజధాని తరలించినట్టుగా ప్రజలను భ్రమింపచేయడానికి సర్కార్ ప్రయత్నిస్తూ ఉంది. ఈ లోగా న్యాయపరమైన చిక్కులు లేకుండా చూసుకోవాలన్న ధ్యేయంతో సుప్రీంకోర్టులో అమరావతి రాజధానిపై దాఖలు చేసిన పిటిషన్ పై అత్యవసర విచారణ చేపట్టాలని కోరింది. అయితే సాంకేతిక కారణాలతో సుప్రీంకోర్టు విచారణ ఇప్పటికీ రెండు సార్లు వాయిదా వేసింది. త్వరగా వాదన ముగించాలని ధర్మసనాన్ని ఏపీ ప్రభుత్వ న్యాయవాదులు సోమవారం ప్రత్యేకంగా అభ్యర్థించారు. దానిపై స్పందించిన సుప్రీంకోర్టు ధర్మసనం ఈ పిటిషన్లపై ఈ నెల 28వ తేదీన విచారణ చేపడతామని స్పష్టం చేసింది. వాస్తవానికి పిటిషన్లపై గత వారం విచారణ జరగవలసి ఉన్నప్పటికీ రాజ్యాంగ ధర్మాసనం బుధ, గురువారాల్లో మిస్ లేనియస్ పిటిషన్లపై విచారణ నిలుపు నిలుపుదల చేసిన నేపథ్యంలో అప్పుడు వాయిదా పడింది. ఉగాదిలోగా కార్యక్రమం ముగించాలన్న జగన్ ఉత్సాహంపై కోర్టు నీళ్లు చల్లినట్టయింది.

## ఉత్తరాంధ్రలో అభివృద్ధి బీజాలు నాటిన చంద్రబాబు




శ్రీనివాస ప్రసాద్

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే ఉత్తరాంధ్రలో అభివృద్ధికి బీజాలు పడ్డాయి. సైబరాబాద్ నిర్మాణం ద్వారా ప్రస్తుత తెలంగాణ రాష్ట్రానికి ఆదాయ కేంద్రంగా ఆవిర్భవించింది. ఆదే తరహాలో విభజిత ఆంధ్రప్రదేశ్‌లో భౌగోళిక అనుకూలతలను దృష్టిలో పెట్టుకొని, తదనుగుణంగా ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ ప్రాంతాలు సమంగా అభివృద్ధి చెందేలా ప్రణాళికలు రూపకల్పచ చేశారు. వీటన్నింటికి కర్త, కర్మ, క్రియ చంద్రబాబు నాయుడే. విశాఖలో చంద్రబాబు నాటిన బీజాలు, మొక్కలుగా ఎదిగి, ఫలసాయం ఇస్తే, ఉత్తరాంధ్ర రూపు రేఖలు మారిపోతాయి. అయితే ఈలోగా ప్రభుత్వం మారింది. తదనుగుణంగా ప్రాధాన్యతలూ మారిపోయాయి. ఫలితంగా ఉత్తరాంధ్ర లోనున్న సహజవనరులు, అవినీతి బకాసురులకు ఆదాయవనరులుగా మారిపోయాయి. ఉత్తరాంధ్రలో అభివృద్ధి మాట దేవుడెరుగు, చరిత్ర, సంస్కృతికి సైతం చెదపట్టే పరిస్థితి ఉత్పన్నమైంది. ప్రజాచైతన్యంతోనే దీనికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరముంది. టిడిపి హయాంలో విశాఖలో రూ.17,289 కోట్ల పెట్టుబడితో 33 భారీ పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. తద్వారా 15,299 మందికి ఉద్యోగావకాశాలు లభించాయి. అదేవిధంగా చిన్న మధ్య తరహా పరిశ్రమలు లెక్కకు మిక్కిలిగా వచ్చాయి. దాదాపు రూ.2వేల కోట్ల వ్యయంతో 3,122 చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటై 51 వేలమందికిపైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయి. చంద్రబాబు హయాంలోనే విశాఖ, చెన్నై పారిశ్రామిక కారిడార్ రూపుదిద్దుకున్నది. అందుకోసం ఏపీఐఐసి ఆధ్వర్యంలో 5వేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్‌ను సిద్ధంగా వుంచారు. ప్రభుత్వమే 270 ఎకరాల విస్తీర్ణంలో ఏపీమెడ్‌టెక్ జోన్‌లు ప్రారంభించింది. అక్కడ పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభం అయితే ఏడాదికి రూ.12వేల కోట్లు టర్నోవర్ జరుగగలదని అంచనా. ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, పేటీఎమ్, ఇన్నోవా సొల్యూషన్స్, ఏమజూర్ టెక్నాలజీ, డబ్ల్యూ ఎన్ ఎస్, పాత్ర జీపీఓ, సేరియమ్ సిస్టమ్స్, మౌరిటెక్, వంటి సంస్థలతో వంద కోట్ల రూపాయలు వ్యయం చేసి పారిశ్రామిక వేత్తలను ఆకర్షించే విధంగా రెండు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో మిలీనియం టవర్స్ నిర్మించారు. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు ప్రయోజనం చేకూర్చే విధంగా బాబూ జగ్జీవన్‌రామ్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేశారు. దాదాపు రూ.7,214 కోట్ల అంచనా వ్యయంతో రూపొందే ఈ ప్రాజెక్ట్‌కు మొదటిదశలో భాగంగా రూ. 2,022 కోట్లు మంజూరు చేశారు. చోడవరం వద్ద రూ.894 కోట్ల విలువ చేసే పనులకు శంకుస్థాపన జరిపారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేసుకుంటే ఉత్తరాంధ్రలో దాదాపు 8లక్షల ఎకరాలకు సాగునీరంది, నూతనంగా ఆయకట్టు ఏర్పాటవుతుంది. రూ.1149 కోట్ల అంచనా వ్యయంతో ఇంటింటికి త్రాగునీటి సరఫరా చేసే వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్, రూ.7వందల కోట్ల వ్యయంతో భూగర్భ కేబుల్ వ్యవస్థ ఏర్పాటు వంటి పనులకు శ్రీకారం చుట్టారు. మొత్తం మూడు దశలలో 60,965 మందికి నివేశన స్థలాల పట్టాలు అందించారు. రూ.10,589 కోట్ల విలువచేసే 44,26,764చదరపు గజాల భూమిని పేదలకు పంపిణీ చేశారు. ఇవన్నీ ఉత్తరాంధ్ర అభివృద్ధికి దోహదపడటంతో పాటు, అక్కడి ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేందుకు దోహదపడేవే.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



అత్యంత వెనుకబడిన వర్గాలుగా గుర్తించబడిన ఎస్టీ కులాల వారి అభివృద్ధికి ఏమాత్రం నిధులు కేటాయించకుండా, వారి నిధుల్ని డైవర్ట్ చేయడం, ఎస్సీ,ఎస్టీ మైనారిటీ వర్గాల వారిపై కూడా కక్ష సాధిస్తున్న పరిస్థితి జగన్ పాలనలోనే చూస్తున్నాం. - నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే

## దుష్ట పరిపాలనకు చరమగీతం పాడాలి: కళా వెంకట్రావు



ఆంధ్రరాష్ట్రంలో జగన్ దుష్ట పరిపాలనకు చరమగీతం పాడాలని మాజీ మంత్రి కళా వెంకట్రావు కోరారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేషన్ ఎన్నికల్లో చిరంజీవిరావును బలపరిచి అందరూ గెలిపించాలని కోరారు. ఈ రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలనకు చరమగీతం పాడటానికి ప్రజలు, మేధావులు, ఉద్యోగులు, డిగ్రీ హోల్డర్స్ నడుము కట్టాలన్నారు. ఈ రాష్ట్రం అభివృద్ధి కోసం ప్రజల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వాన్ని పీలక పట్టుకుని లాగాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఒకసారి ఓటు వేస్తే నియంతృత్వం కాదని, సక్రమమైన పరిపాలన జరగాలన్నారు. ఒక అవకాశం వచ్చిందని, చిరంజీవిరావును గెలిపించి, జగన్‌కు ఒక సంకేతాన్ని పంపిద్దామని తెలిపారు.ఈ ప్రభుత్వం ప్రజలకు వ్యతిరేకంగా ఉందని బుద్ధి చెబుదామని, ఈ దుష్ట పరిపాలనకు చరమ గీత పాడుదామని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు చిరంజీవి గెలుపే లక్ష్యంగా గ్రామ, మండల, నియోజకవర్గ, పార్లమెంట్ స్థాయిలో పనిచేయాలని ఆయన అన్నారు.

## ఎమ్మెల్యే మధుసూదన్ తక్షణమే రాజీనామా చేయాలి: అనిత



బిసి మహిళ మునిరాజమ్మ తన బూట్లునాకాలన్న వైసీపీ ఎమ్మెల్యే మదుసూదన్ రెడ్డి తక్షణమే శాసనసభకు రాజీనామా చేయాలని తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత డిమాండ్ చేశారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ తమ బాధలు చెప్పుకోవడానికి వచ్చేవారిపై ప్రభుత్వం తప్పుడుకేసులు పెట్టి వేధిస్తోందని ఆమె మండిపడ్డారు. నిన్న మునిరాజమ్మ ఉదంతంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరే అందుకు నిదర్శనమన్నారు. లోకేశ్ వద్దకు వచ్చే మహిళలు, యువకుల్ని అడ్డుకోవడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా మారిందన్నారు. మునిరాజమ్మ తప్పేం మాట్లాడిందో ముఖ్యమంత్రి సమాధానంచెప్పాలన్నారు. మునిరాజమ్మ మాటలకు ప్రభుత్వం ఆమెపై అట్రాసిటీ కేసుపెడితే, జగన్మోహన్ రెడ్డి విసిరే బిస్కట్లకు కక్కుర్తిపడి, చంద్రబాబు, లోకేశ్‌లను ఇష్టానుసారం దూషించే మంత్రులు, వైసీపీ ఎమ్మెల్యే లపై ఎన్నికేసులు పెట్టాలో సమాధానం చెప్పాలన్నారు. రజకవర్గానికి చెందిన మునిరాజమ్మ ఈ ప్రభుత్వంలో తనకు కలుగుతున్న నష్టాన్ని, జగన్ తనకు చేస్తున్న ద్రోహాన్ని బయటకు చెప్పుకోకూడదా? తనకష్టాలు చెప్పుకున్న బీసీమహిళకు అండగా నిలవాల్సిన వైసీపీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, ఆమెపైకి గూండాలను పంపుతాడా? పెద్దసైకో జగన్ అయితే అతని ఎమ్మెల్యేలు చిన్నసైకోల్లా వ్యవహరిస్తున్నారని ఆమె ధ్వజమెత్తారు. మునిరాజమ్మ బిడ్డ మానసిక దివ్యాంగుడు. ఆమెపడుతున్న కష్టాలు చూసి చలించి, ఆమెకు సాయం చేయాల్సిన ఎమ్మెల్యే ఆమెపై తప్పుడు కేసులు పెట్టిస్తాడా? తనకు ఓటేసిన ఆడబిడ్డ కష్టం తీర్చలేని అతను అసలు మగాడేనా? రజకమహిళ తనకాలి బూటునాకాలని ఎమ్మెల్యే అంటాడా? కష్టపడి బతికే బీసీలు, ఆ వర్గపు మహిళలు వైసీపీఎమ్మెల్యేల బూట్లునాకాలా? అని మండిపడ్డారు. రజకవర్గపు మహిళ తనబూట్లు నాకాలి అన్నప్పుడే మదుసూదన్ రెడ్డి ఎమ్మెల్యేగా పనికిరాడని అర్థమైందన్నారు. అతను తక్షణమే శాసనసభకు రాజీ నామాచేయాలని డిమాండ్ చేశారు. 23 సీట్లున్న పార్టీ తరుపున లోకేశ్ దర్జాగా, ధైర్యంగా జనంలో తిరుగుతుంటే, 151 సీట్లు గెలిచిన నాయకుడు మాత్రం పరదాలు, పోలీసుల మధ్యన దాక్కుంటున్నాడని ఎద్దేవా చేశారు. జగన్మోహన్ రెడ్డిలాగా ప్రజలసొమ్ము లక్షల కోట్లు కొట్టేసి, 16నెలలు జైల్లో చిప్పకూడు తినేరకం కాదు లోకేశ్. జగన్మోహన్ రెడ్డి.. అతని ప్రభుత్వం ఎంతగా గింజుకున్నా.. లోకేశ్ పై ఎన్నితప్పుడుకేసులు పెట్టినా యువగళం యాత్ర ముందుకే సాగుతుందని హెచ్చరించారు. లోకేశ్‌పై మహిళలు చూపుతున్న ఆదరాభిమానాలతో జగన్ అండ్ కో కి ముచ్చెమటలు పడుతున్నాయనేది నిజమన్నారు.

## సాయం గోరంత అయితే ప్రచారం కొండంత: సోమిరెడ్డి



సీఎం జగన్ ప్రచారపిచ్చి పీక్‌కి చేరిపోయిందని రైతులకు సాయం చేసింది గోరంత అయితే ప్రచారం మాత్రం కొండంత అని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాలుగేళ్లలో రైతులకు అందించిన సాయం ఒక లక్ష 45 వేల 751 కోట్ల అని అంకెలగారడీ చూపారన్నారు. కేంద్ర ప్రభుత్వ పీఎం కిసాన్ సమ్మాన్ (రైతు భరోసా) రూ.13 వేల కోట్లు, పంటల కొనుగోలు రూ.63 వేల కోట్లు, ఉచిత విద్యుత్ రూ.32 వేల కోట్లు, గత ప్రభుత్వ బకాయిలుగా చెబుతున్న రూ.10 వేల కోట్లు మొత్తం కలిపి ఒక లక్ష 10 వేల కోట్లు పోను మీరు నాలుగేళ్లలో రైతుల కోసంఖర్చు పెట్టింది రూ.35,751 కోట్లు మాత్రమే జగన్ అని ప్రశ్నించారు. ఆ రూ.35,751 కోట్లలోనూ మైక్రో ఇరిగేషన్, యాంత్రీకరణ తదితర పథకాలకు కేంద్ర ప్రభుత్వ వాటా ఉందన్నారు. రైతు భరోసా కింద 27 వేల కోట్లు ఇచ్చామని చెబుతున్నారు... రైతు భరోసాగా రైతులకు అందిస్తున్న రూ.13,500లో కేంద్రం రూ.6 వేలు ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తున్నది రూ.7,500మాత్రమే అని ప్రభుత్వ మోసాన్ని బట్టబయలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా 53 శాతంలో భాగంగా ఇప్పటివరకు రైతులకు అందించిది రూ.15,390 కోట్లు మాత్రమే...కానీ కేంద్ర ప్రభుత్వం రైతులకు నేరుగా అకౌంట్లలో వేసిన రూ.11,610 కోట్లను కూడా జగన్ తన ఖాతాలోనే వేసుకుంటున్నారని ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో మూడు విడతల్లో రూ. 15 వేల కోట్లు రుణ మాఫీచేశామని గుర్తు చేశారు. నాలుగో విడతగా రూ.3500 కోట్లు విడుదల చేస్తే ఇదే జగన్ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదుచేసి, సీఎస్‌ను మార్చివేయించి రైతులకు తీరని ద్రోహం చేశారన్నారు. ఉచిత విద్యుత్, ఆక్వా విద్యుత్ సబ్సిడీ, పగటి పూట నాణ్యమైన విద్యుత్ సరఫరా పేరుతో మరో రూ.32147 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. ఉచిత విద్యుత్ పేరుతో వేలాది కోట్లు లెక్క చూపుతూ నీ గొప్పగా చెప్పుకుంటున్నావు...ఎన్టీఆర్ హయాం నుంచే ఉచిత విద్యుత్ అమలులో ఉన్న విషయం నీకు తెలియకపోయినా రైతులందరికీ తెలుసన్నారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన రైతులకు రూ.1911 కోట్లు సాయం చేశామని తాటికాయంత అక్షరాలతో పేపర్లలో ప్రకటనలు ఇచ్చుకున్నారని మండిపడ్డారు.

సాయం గోరంత అయితే ప్రచారం కొండంతగా మారిందన్నారు. జగన్ ప్రభుత్వం నాలుగేళ్లలో వ్యవసాయశాఖను పూర్తిగా నిర్లక్ష్యం చేసి ఏకంగా శాఖనే మూసేసిందని విమర్శించారు. వైసీపీ నాలుగేళ్ల పాలనలో వ్యవసాయ శాఖకు బడ్జెట్‌లో కేటాయింపులు, ఖర్చు చేసిన నిధుల వివరాలపై శ్వేతపత్రం విడుదల చేసి జగన్ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.

## సునీల్ కుమార్ అవినీతిపై విచారణ జరిపించాలి: వర్లరామయ్య



ఐపీఎస్ అధికారి పీ.వీ.సునీల్ కుమార్ వ్యవహారం, అవినీతి బాగోతంపై జగన్ తక్షణమే హైకోర్ట్ సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య డిమాండ్ చేశారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ అవినీతిసొమ్ము పంపకాల్లో తేడాలు వచ్చే ముఖ్యమంత్రి సునీల్ కుమార్‌ని సీఐడీ చీఫ్ బాధ్యతల నుంచి తప్పించారని పోలీస్ శాఖ కోడైకూస్తోందన్నారు. ముఖ్యమంత్రికి, సునీల్ కుమార్‌కు మధ్యజరిగిన వాటాలు, లావాదేవీల పంపిణీలో తేడా రొచ్చే అతన్ని జగన్మోహన్ ఒడ్డి లెఫ్ట్ లెగ్‌తో జీఏడీలోకి సాగనంపారని పోలీస్ శాఖే చెబుతోందన్నారు. సీఐడీ చీఫ్‌గా ఉండి తానే కాబోయే డీజీపీనని బీరాలు పలికిన సునీల్ కుమార్ నేడు విదేశాల్లో ఉన్నాడు. ఐపీఎస్ అధికారిగా ఉన్న వ్యక్తి వందకోట్ల అవినీతికిపాల్పడి, వందలఎకరాల కొనుగోళ్లు చేయడమేంటి? సునీల్ కుమార్ ఎంతనొక్కాడో ముఖ్యమంత్రికి బాగాతెలుసన్నారు. సునీల్ కుమార్ అవినీతి బాగోతంపై జగన్మోహన్ రెడ్డి తక్షణమే హైకోర్ట్ సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సునీల్ కుమార్ సీఐడీ చీఫ్‌గా ఉన్నప్పుడు విదేశాల్లో ఉండేవారిపైన కూడా నిఘాపెట్టి, వారి పై ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టాడంటున్నారు. ఎవరి ఆదేశాలతో ఆయన విదేశాల్లోని వారి పై చట్టవిరుద్ధంగా చర్యలు తీసుకున్నాడు? అమరావతి భూముల కుంభకోణంలో నీ పేరు వినిపిస్తోంది.. మరో స్కామ్‌లో మీపేరు బయటకువచ్చిందని విదేశాల్లోని వారిని భయపెట్టి, వారినుంచి వసూళ్లకు పాల్పడ్డారని చెప్పుకుంటున్నారు. అతను అక్రమంగా సంపాదించిన ఆస్తుల్ని ప్రజల ఆస్తులుగా పరిగణించి ప్రభుత్వం తక్షణమే అతని ఆస్తుల్ని స్వాధీనపరుచుకోవాలన్నారు. ఎవరి అనుమతితో సునీల్ కుమార్ నెలకు, 2నెలలకు అమెరికా వెళు న్నారు? ప్రభుత్వ అనుమతి తీసుకొనే సునీల్ కుమార్ డీజీ హోదాలో అమెరికా వెళ్లారా.. వెళ్లే ఖర్చులు.. అక్కడ ఆయనకు అయ్యే ఖర్చుని ప్రభుత్వలెక్కలో చూపుతున్నారా? అమెరికా వెళ్లి సునీల్ కుమార్ అక్కడ ఎక్కడుంటున్నారు? ప్రభుత్వ అనుమతి లేకుండా సునీల్ కుమార్ ఎందుకు అమెరికా వెళు న్నాడని ముఖ్యమంత్రి ఎప్పుడైనా ఆలోచించారా? అని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి చెప్పిందే సునీల్ కుమార్‌కు రాజ్యాంగం.. చట్టం. ఐపీఎస్ స్థానంలో ఉండి చట్టాలు, రాజ్యాంగాన్ని లెక్కచేయకుండా సునీల్ కుమార్ విర్రవీగాడు. ఆఖరికి వాటాల్లో తేడాలు వచ్చి, జగన్మోహన్ రెడ్డి జీఏడీకి పంపితే, లాంగ్ లీవ్ పెట్టి అమెరికా వెళ్లిపోయాడన్నారు. కొడాలినాని గ్రామసింహం..అతని అరుపులకు సమాధానం చెప్పి, మా స్థాయిని కించపరుచు కోలేమన్నారు. అతను పశుప్రాయుడు.. అతని పిచ్చికూతలకు, వెర్రిఅరుపులకు తాము సమాధానంచెబితే, మాస్థాయి, వ్యక్తిత్వం పడిపోతుందన్నారు. కొడాలి నాని వ్యాఖ్యల్ని అతని భార్యాబిడ్డలు హర్షిస్తారా? సభ్యత-సంస్కారం, చదువు సంధ్యలు లేకుండా, గాలికి తిరిగే వ్యక్తి మాటలకు తాము స్పందించాలా?" అని ఆయన అభిప్రాయపడ్డారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



ఉద్ధవ్ థాక్రే రాజకీయాలు నీతిమాలినవి. పార్టీ గుర్తు మాకు దక్కాక కూడా ఆ అంశాన్ని వివాదాస్పదం చేయడం విచారకరం. ఉద్ధవ్ ఇలానే ప్రవర్తిస్తే ఆయనకు రాజకీయ భవితవ్యం వుండదు.

- ఏక్‌నాథ్ షిండే, మహారాష్ట్ర ముఖ్యమంత్రి

## చంద్రయాన్ -3 విజయవంతం

జనవరి 31, ఫిబ్రవరి 2 మధ్య యుఆర్ రావు శాటిలైట్‌లో 'చంద్రయాన్-3' ల్యాండర్ ఎలక్ట్రో-మాగ్నెటిక్ ఇంటర్‌పెరెన్స్/ఎలక్ట్రో-మాగ్నెటిక్ కాంపాటిబిలిటీ (ఈఎంఐ/ఈఎంసీ) పరీక్షను విజయవంతంగా నిర్వహించి ందని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) తెలిపింది. అంతరిక్ష వాతావరణంలో ఉపగ్రహ ఉపవ్యవస్థల పనితీరు, ఆశించిన విద్యుదయస్కాంత స్థాయిలతో వాటి అను కూలతను నిర్ధారించడానికి ఉపగ్రహ మిషన్ల కోసం ఈఎంఐ/ఈఎంసీ పరీక్ష నిర్వహించబడుతుందని ఇస్రో తెలిపింది. ఉపగ్రహాల సాధనలో ఈ పరీక్ష ఒక ప్రధాన మైలురాయి అని పేర్కొంది. అంతరిక్ష సంస్థ ప్రకారం,చంద్రయా న్-3 ఇంటర్ ప్లానెటరీ మిషన్‌లో మూడు ప్రధాన మాడ్యూల్స్ ఉన్నాయి. అవి - ప్రొపల్షన్ మాడ్యూల్, ల్యాండర్ మాడ్యూల్, రోవర్. మిషన్ సంక్లిష్టత మాడ్యూల్స్ మధ్య రేడియో-ఫ్రీక్వెన్సీ కమ్యూనికేషన్ లింక్‌లను ఏర్పాటు చేయడానికి పిలుపునిస్తుంది.

## 'పండిత్' హంతకుడు హతం

కశ్మీరీ పండిట్ సంజయ్ శర్మను కాల్చి చంపిన హంతకుడు మంగళవారం పోలీసుల ఎన్‌కౌంటర్లో హతమయ్యాడు. శర్మను రెండు రోజుల క్రితం ఉగ్రవాదులు కాల్చిచంపారు. మంగళవారం టెర్రరిస్టుల కోసం గాలిస్తున్న పోలీసులకు, టెర్రరిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఒకరు మరణించారు. మరణించిన వ్యక్తిని శర్మను హత్య చేసిన హంతకుడిగా గురించారు. రాత్రిపూట భద్రతా బలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో మరణించిన అల్ట్రా శర్మ హంతకుడుగా గుర్తించామని కశ్మీర్ ఏడీజీపీ విజయ్ కుమార్ తెలిపారు. హతమైన ఉగ్రవాది చపుల్వామా (ఎ కేటగిరీ)కి చెందిన అకిబ్ ముస్తాక్ భట్‌గా గుర్తించారు. అతను మొదట్లో హెచ్‌ఎం టెర్రర్ ఔట్‌ఫిట్‌లో పనిచేశాడు. ఈరోజుల్లో టిఆర్‌ఎఫ్‌తో కలిసి పనిచేశాడు. బ్యాంక్ గార్డయిన శర్మ ఆదివారం ఉదయం పుల్వామాలో అచన్‌లోని తన ఇంటికి 100 మీటర్ల దూరంలో స్థానిక మార్కెట్‌కు వెళ్తుండగా ఉగ్రవాదులు కాల్చి చంపారు. బాటసారులు అతడిని ఆస్పత్రికి తరలించినప్పటికీ చికిత్స పొందుతూ మృతి చెందాడు. సోమవారం ఆయన స్వగ్రామమైన పుల్వామాలో అంత్యక్రియలు నిర్వహించారు.

# 2047 నాటికి సాంకేతకంగా ఎదగాలనే లక్ష్యం

- ప్రధాని నరేంద్రమోదీ



2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలనే లక్ష్యాన్ని చేరుకోవడానికి సాంకేతికత భారత్‌కు దోహదపడుతుందని ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం అన్నారు. డిజిటల్ విప్లవ ప్రయోజనాలను చేరుకోవడానికి రూపొందిస్తున్న భారీ, ఆధునిక డిజిటల్ మౌలిక సదుపాయాలను వివరించారు. 'అన్‌లీషింగ్ ది పొటెన్షియల్: ఈజ్ ఆఫ్ లివింగ్ యూజింగ్ టెక్నాలజీ'పై బడ్జెట్ అనంతర వెబ్‌నార్‌లో మోదీ ప్రసంగిస్తూ, చిన్న వ్యాపారాల సమ్మతి వ్యయాన్ని తగ్గించాలని ప్రభుత్వం కోరుకుంటోందని, పరిశ్రమలను కత్తిరించగల అనవసరమైన సమ్మతుల జాబితాను రూపొందించాలని కోరారు. "మేము చిన్న వ్యాపారాల సమ్మతి వ్యయాన్ని తగ్గించాలనుకుంటున్నాము. మీరు (పరిశ్రమ) కత్తిరించగల అనవసరమైన కంప్లైంట్‌ల జాబితాను రూపొందించగలరా. మేము 40,000 కంప్లైంట్‌లను పూర్తి చేశా"మని మోదీ అన్నారు. భారతదేశం ఆధునిక డిజిటల్ అవస్థాపనను సృష్టిస్తోందని, డిజిటల్ విప్లవ ప్రయోజనాలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరేలా చూస్తోందని ఆయన పేర్కొన్నారు. కొన్ని ఉదాహరణలను ఉటంకిస్తూ, పన్ను చెల్లింపుదారుల సమస్యలను పరిష్కరించడానికి పన్ను వ్యవస్థను ముఖం లేకుండా చేయడానికి సాంకేతికతను ఉపయోగిస్తున్నారని ఆయన అన్నారు. 'ఇప్పుడు మీ మనోవేదనలకు, పరిష్కారానికి మధ్య వ్యక్తి లేడు కేవలం సాంకేతికత మాత్రమే" అని ఆయన చెప్పారు. సాంకేతితను ఉపయోగించి పరిష్కరించగల సామాన్యులు ఎదుర్కొంటున్న 10 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించాలని ప్రధాన మంత్రి వాటాదారులను కోరారు. 21వ శతాబ్దం సాంకేతికతతో నడిచిందని, దీనిని కేవలం డిజిటల్, ఇంటర్నెట్ టెక్నాలజీకి మాత్రమే పరిమితం చేయలేమన్నారు. గత కొన్నేళ్లుగా ప్రతి బడ్జెట్‌లో టెక్నాలజీ సహాయంతో ప్రజల జీవన సౌలభ్యాన్ని నొక్కిచెబుతున్నామని, ఈ ఏడాది బడ్జెట్‌లో కూడా సాంకేతికత, మానవీయ స్పర్శకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.

## ఖలిస్తాన్‌వాదులకు ఐఎస్ఐ సాయం




కెనడా, యునైటెడ్ కింగ్‌డమ్, ఇతర దేశాల నుంచి ఖలిస్తానీ ఏర్పాటువాది అమృతపాల్ సింగ్‌కు పరోక్ష మార్గాల ద్వారా నిధులను పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (ఐఎస్ఐ) సమకూర్చి ప్రోత్సహిస్తోందని ఇంటెలిజెన్స్ వర్గాలు తెలిపాయి. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలు భారతదేశంలోని సిక్కులను అణిచివేస్తున్నారనే అపోహలు కల్పించే వేలాది చిత్రాలను అప్‌లోడ్ చేస్తున్నాయని వారు తెలిపారు. అవి కూడా ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రకటనలను కెనడా, ఇంగ్లండ్, జర్మనీల్లో చూడవచ్చునని వర్గాలు తెలిపాయి. సమాచారం ప్రకారం, ఈ ప్రకటనలు కేవలం 18-25 సంవత్సరాల మధ్య వయస్సు గల సిక్కుల ఖాతాలకు మాత్రమే వెళ్లే విధంగా రూపొందించారు. ఈ యాడ్‌లు సిక్కు పేర్లు సింగ్, కౌర్ మొదలైన ఇంటిపేర్లను లక్ష్యంగా చేసుకున్నాయని వారు చెప్పారు. ఈ ప్రకటనలు దాదాపు ఒక సంవత్సరం నుంచి నడుస్తున్నాయని వారు తెలిపారు. దౌర్జన్యాలను చూపడం, సిక్కుల దురాగతాల చిత్రాలతో కూడిన వస్త్రాలను విక్రయించడం, కార్ యాక్సెసరీలు మొదలైన వాటిలో వారు నేరుగా లక్ష్యంగా చేసుకున్న వీక్షకులకు చేరుకుంటారని వర్గాలు తెలిపాయి. నిధుల కోసం లక్షలాది డాలర్లు సృష్టిస్తున్నారని నిఘా వర్గాలు తెలిపాయి. ఈ ప్రకటనలు సిక్కు వేర్పాటువాద నాయకుడు జర్నైల్ సింగ్ భింద్రన్‌వాలేను అమృతపాల్ సింగ్‌తో నేరుగా లింక్ చేస్తున్నాయని వారు తెలిపారు. వారిస్ పంజాబ్ డి వ్యవస్థాపకుడు అమృత్‌పాల్ తలపై పగిడితో నడవడం, మాట్లాడటం అంతాఅచ్చం భింద్రన్‌వాలే వలె చూపిస్తున్నారు. అతను 1984లో ఆపరేషన్ బ్లూ స్టార్‌లో చంపబడిన ఉగ్రవాద నాయకుడిలా కూడా పోజులిచ్చాడు. పోస్టలలోని వ్యాఖ్యలు ఆర్గానిక్ ఇండియన్ పంజాబీ కామెంట్స్ కాదని, వారి భాష ప్రకారం అవి పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌కు చెందినవని ఇంటెలిజెన్స్ వర్గాలు చెబుతున్నాయి.

## నేటి నుంచి కర్ణాటక ఉద్యోగుల సమ్మె



వివిధ డిమాండ్ల సాధన కోసం కర్ణాటకలోని ప్రభుత్వ ఉద్యోగులు బుధవారం నుంచి నిరవధిక సమ్మెకు దిగనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై మంగళవారం వారితో చర్చలు జరిపారు. ఏడో వేతన సంఘం మధ్యంతర నివేదికను తక్షణమే తెప్పించి అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. సమ్మె కారణంగా రవాణా, ఆసుపత్రులు, శ్మశానవాటికల్లో క్రిటికల్ కేర్ వంటి కొన్ని మినహా చాలా సేవలకు ఆటంకం ఏర్పడే అవకాశం ఉంది. ఏడో వేతన సంఘం నివేదిక అమలు చేయడం, పాత పెన్షన్ పథకానికి మళ్లించడం, కనీసం 40 శాతం ఫిట్‌మెంట్ సౌకర్యాలను అమలు చేయడం వంటి మూడు ప్రధాన డిమాండ్లను ఉద్యోగులు ముందుంచారు. "మా సీనియర్ అధికారులు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, వాటి అధ్యక్షుడితో సంప్రదింపులు జరుపుతున్నారు. ఏడో వేతన సంఘం ఏర్పాటు చేసింది మేమేనని, 2023-24లో అమలు చేస్తామని అసెంబ్లీలో ఇప్పటికే స్పష్టం చేశాను. దాని కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించాం" అని బొమ్మై హుబ్బళ్లిలో విలేకరులతో అన్నారు.

## మద్యం పాలసీ సూత్రధారి కేజ్రీని అరెస్టు చేయాలి : కాంగ్రెస్

ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కుంభకోణం కేసులో ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను సీబీఐ అరెస్టు చేయడం స్వాగతించదగిన చర్య అని ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ అనిల్ చౌదరి ఆదివారం అన్నారు. సంపదను కూడబెట్టడానికి ఆప్ అధికారాన్ని ఉపయోగించుకుందని ఆరోపించారు. 'అవినీతి ఒప్పందానికి' సూత్రధారి కాబట్టి ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను కూడా అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 2021-22కి సంబంధించి ఇప్పుడు రద్దు చేసిన ఎక్సైజ్ పాలసీ రూపకల్పన, అమలులో అవినీతికి సంబంధించి సిసోడియాను సీబీఐ ఆదివారం సాయంత్రం అరెస్టు చేసింది. దాదాపు ఎనిమిది గంటల ప్రశ్నల తర్వాత అతని సమాధానాలు సంతృప్తికరంగా లేవని అధికారులు తెలిపారు. "అవినీతి ఒప్పందానికి ప్రధాన సూత్రధారైన ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను కూడా అరెస్టు చేయవలసి ఉన్నప్పటికీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను అరెస్టు చేయడం స్వాగతించదగిన చర్యగా కాంగ్రెస్ పేర్కొంది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

'పుతిన్ పాలనలోని దుర్బలత్వంతో ప్రజలు విసిగిపోయిన రోజు ఓ కదలిక వస్తుంది. సొంత ప్రజలే ఆయన్ను గద్దె దింపుతారని విశ్వసిస్తున్నాను. కిల్లర్‌ను హత్య చేయడానికి వారికొక కారణం దొరుకుతుంది. కచ్చితంగా అది ఎప్పుడనేది చెప్పలేను' - జెలెన్స్కీ, ఉక్రెయిన్ అధ్యక్షుడు



# టెర్రరిజంపై పోరులో భారత్ భేష్

## అమెరికా బ్యూరో ఆఫ్ కౌంటర్ టెర్రరిజం నివేదిక



వాషింగ్టన్: ఉగ్రసంస్థలను అదుపు చేయడంలో భారత్ ప్రయత్నాలను అమెరికా బ్యూర్ ఆఫ్ కౌంటర్ టెర్రరిజం నివేదిక ప్రశంసించింది. ఉగ్రవాద సంస్థల కార్యకలాపాలను గుర్తించడానికి, అంతరాయం కలిగించడానికి, నిర్వీర్యం చేయడంలోను భారత ప్రభుత్వం గణనీయమైన ప్రయత్నాలు చేసిందని అమెరికా బ్యూరో ఆఫ్ కౌంటర్ టెర్రరిజం ఒక నివేదికలో తెలిపింది.
2021లో జమ్మూ కశ్మీర్‌లోనే 153 తీవ్రవాద దాడులు జరిగాయని, ఇందులో 45 మంది భద్రతా సిబ్బంది, 36 మంది పౌరులు, 193 మంది ఉగ్రవాదులు సహా 274 మంది మరణించారని నివేదిక పేర్కొంది. 2021లో తీవ్రవాద సంబంధిత చట్టంలో ఎలాంటి మార్పులు లేవని. రాష్ట్ర, సమాఖ్య ఏజెన్సీల మధ్య గూఢచార భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి రాష్ట్ర-స్థాయి బహుళ-ఏజెన్సీ కేంద్రాల సంఖ్యను విస్తరించిందని తెలిపింది. సరిహద్దు భద్రతను మెరుగుపరచడం, సమాచార భాగస్వామ్య సామర్థ్యాలను మెరుగుపరచడంపై వాచ్‌లిస్టింగ్ సహాయంపై సహకరించడానికి భారత ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రతిపాదనపై అమెరికా ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోవలసి ఉందని నివేదిక పేర్కొంది. ఉగ్రవాద పరిశోధనలకు సంబంధించిన సమాచారం కోసం అమెరికా చేసిన అభ్యర్థనలకు భారతదేశం వెంటనే స్పందిస్తుందని, యుఎస్ సమాచారానికి ప్రతిస్పందనగా బెదిరింపులను తగ్గించడానికి ప్రయత్నాలు చేస్తుందని నివేదిక పేర్కొంది. చాలా దేశాలతో ముఖ్యంగా నేపాల్ వంటి పొరుగు దేశాలతో భారతదేశం సైనిక విన్యాసాలు, తీవ్రవాద వ్యతిరేక అంశాలను కలిగి ఉంటాయి. నవంబర్‌లో యుఎస్, ఆస్ట్రేలియా, జపాన్‌లతో క్వాడ్‌లో భాగంగా అంతర్జాతీయ ఉగ్రవాద వ్యతిరేక ప్రతిస్పందనలను సూచించే కౌంటర్-టెర్రరిజం టాబ్లెట్‌టాప్ ఎక్సర్‌సైజ్‌ను భారతదేశం నిర్వహించింది. "సరిహద్దు భద్రతా బలగాలతో సహా భారత చట్ట అమలు, బడ్జెట్, సిబ్బంది మరియు పరికరాల పరిమితులను ఎదుర్కొంటుంది. విస్తృతమైన సముద్ర, భూ సరిహద్దులను గస్తీ, భద్రపరిచే సామర్థ్యం మెరుగుపడుతోంది. కానీ భారతదేశం యొక్క విస్తృతమైన తీరప్రాంతం కారణంగా ఇది సరిపోదని నివేదిక పేర్కొంది.

## ఉక్రెయిన్‌లో అమెరికా మంత్రి ఆకస్మిక పర్యటన

వాషింగ్టన్: రష్యాతో యుద్ధం రెండో సంవత్సరంలోకి ప్రవేశించిన నేపథ్యంలో ఉక్రెయిన్‌కు మద్దతు ఇవ్వడానికి తమ నిబద్ధతను నొక్కిచెప్పడానికి అమెరికా ఆర్థికమంత్రి జానెట్ యెల్లెన్ ఉక్రెయిన్‌లో ఆకస్మిక పర్యటన చేశారు. అధ్యక్షుడు జో బైడెన్ పర్యటించిన వారం తర్వాత ఉక్రేనియన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీతో యెల్లెన్ సమావేశమయ్యారు. కైవ్‌కు ఆర్థిక సహాయం, రష్యా చట్టవిరుద్ధ, క్రూర యుద్ధానికి జవాబుదారీగా ఉండటానికి తమ ప్రయత్నాలను చర్చించడానికి యెల్లెన్ ఉక్రెయిన్‌ను సందర్శిస్తున్నారని అమెరికా ఆర్థిక  శాఖ ప్రతినిధి లిల్లీ ఆడమ్స్ ట్వీట్ చేశారు. కైవ్‌లో ఉన్నప్పుడు యెల్లెన్ ఇటీవలి 1.25 బిలియన్ డాలర్ల ఆర్థిక,  బడ్జెట్ సహాయాన్ని బదిలీ చేస్తున్నట్లు ఆర్థిక శాఖ తెలిపింది.  యెల్లెన్, ఇతర అమెరికా అధికారులు సోమవారం ఉక్రెయిన్ అధ్యక్షుడు, ఇతర అధికారులతో సమావేశమయ్యారు.

## టర్కీలో మళ్లీ భూకంపం



అంకారా: టర్కీని భూకంపం వదలడం లేదు. ఇప్పటికి మూడుసార్లు వణికించిన భూకంపం నాలుగోసారి సోమవారం టర్కీలో 5.6 తీవ్రతతో వచ్చింది. అనేక భవనాలు కూలిపోయాయి.
దక్షిణ టర్కీలో ఈ భూకంపం సంభవించింది. అయితే, ప్రాణనష్టానికి సంబంధించి వివరాలు అందలేదు.
సోమవారం నాటి భూకంపం మలత్యా ప్రావిన్స్‌లోని యెసిల్యుర్ట్ పట్టణంలో కేంద్రీకృతమైందని ఆ దేశ విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది.

## 30 రోజుల్లో ప్రభుత్వ పరికరాల నుంచి టిక్‌టాక్ తొలగింపు: వైట్‌హౌస్



వాషింగ్టన్: దేశ భద్రతావసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ పరికరాల నుంచి నెల రోజుల్లోగా టిక్‌టాక్‌ను తొలగించవల సిందిగా వైట్‌హౌస్ అన్ని ఫెడరల్ ఏజెన్సీలను ఆదేశించింది. టిక్ టాక్ సోషల్ మీడియా చైనాకు చెందినది. నెలలోగా అన్ని ప్రభుత్వ పరికరాల నుంచి ఈ సోషల్ మీడియాను తప్పించవలసిందిగా సోమవారం వైట్‌హౌస్ స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. వైట్ హౌస్ ఇప్పటికే తన పరికరాల్లో టిక్‌టాక్‌ను తొలగించింది. అమెరికన్ల డేటాను విదేశీ శత్రువులకు అందకుండా బైడెన్ ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు తీసుకుందని, ఇందుకోసం భారీగా పెట్టుబడులు పెట్టిందని వైట్‌హౌస్ విడుదల చేసిన మార్గదర్శకాల్లో పేర్కొంది. అమెరికా ప్రజల భద్రత, గోప్యతలను ప్రభుత్వం కాపాడేందుకు చేపడుతున్న నిబద్ధతకు ఇదొక నిదర్శనమని వైట్‌హౌస్ తెలిపింది.

## టీటీపీకి మద్దతిస్తే యుద్ధమే: ఆఫ్ఘన్ తాలిబన్లకు పాక్ హెచ్చరిక

కాబూల్: పాకిస్థాన్‌లో ఉన్న  తెహ్రీక్-ఎ-తాలిబాన్ పాకిస్థాన్ (టీటీపీ) స్థావరాలకు  ఆఫ్ఘన్ తాలిబన్ మద్దతు కొనసాగిస్తే ఆఫ్ఘనిస్థాన్‌తో యుద్ధానికైనా సిద్ధమేనని పాకిస్థాన్ హెచ్చరించింది. ఆఫ్ఘనిస్థాన్ లోపల సైనిక చర్య తీసుకునేందుకు కూడా వెనకాడమని పాకిస్థాన్ స్పష్టంచేసిందని. అయితే, ఆఫ్ఘనిస్థాన్‌లో తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) స్థావరాలు లేవని ఆఫ్ఘన్ తాలిబన్ ఖండించింది. పాకిస్థాన్ మీడియాలో వచ్చిన నివేదికల ప్రకారం, రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ నేతృత్వంలోని పాకిస్థాన్ ప్రతినిధి బృందం ఆఫ్ఘనిస్థాన్ తాత్కాలిక ఉప ప్రధాని ముల్లా అబ్దుల్ ఘనీ బరాదర్‌తో కాబూల్‌లో జరిగిన సమావేశంలో ఈ సందేశాన్ని అందించింది. ఆసిఫ్‌తో పాటు ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ఐ) చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ నదీమ్ అహ్మద్ అంజుమ్, పాకిస్థాన్ రక్షణ, విదేశాంగ మంత్రిత్వ శాఖలకు చెందిన ఇతర సీనియర్ అధికారులున్నారు. టీటీపీ ఆఫ్ఘనిస్థాన్ ఆధారిత తీవ్రవాదులు పాకిస్థాన్ లోపల ఎటువంటి దాడులకు దిగకుండా వారిని ఆఫ్ఘన్ భూభాగం నుంచి నిర్మూలించమని తమ ప్రతినిధి బృందం ఆఫ్ఘన్ తాలిబన్ నాయకత్వానికి గట్టిగా కోరామని పాక్ వార్తా సంస్థ పేర్కొంది. సీమాంతర దాడుల నుంచి టీటీపీని అదుపు చేయడంలో విఫలమైతే, వారిని కట్టడి చేయకపోతే రహస్య స్థావరాలపై దాడులకు, చర్యలకు తీసుకోవడం మినహా మరో మార్గం తమకు లేదని పాక్ స్పష్టంచేసిందని ఆ వార్తా సంస్థ తెలిపింది.

## 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల బరిలో జోబైడెన్: జిల్

అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మరోసారి 2024 ఎన్నికల బరిలో నిలిచేందుకు సన్నాహాలు చేస్తున్నారని అమెరికన్లు తెలుసుకోవాలని ఆయన సతీమణి, ప్రథమ పౌరురాలు జిల్ బైడెన్(%జీఱశ్రీ.శ్రీ దీఱనవఱ%) వెల్లడించారు. తాను కూడా దానికి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. నమీబియా, కెన్యా పర్యటనలు ముగించుకొన్న తర్వాత ఆమె ఓ ఆంగ్ల వార్తా సంస్థతో మాట్లాడుతూ వయోభారం కారణాలతో 2024 ఎన్నికల బరి నుంచి బైడెన్ వైదొలగుతారనే ప్రచారాన్ని జిల్ కొట్టి పారేశారు. బైడెన్ త్వరలోనే తన ప్రచార కార్యక్రమాల వివరాలు వెల్లడిస్తారని భావిస్తున్నట్లు చెప్పారు. తాను కూడా దానికి మద్దతుగా నిలుస్తానని వెల్లడించారు. వాస్తవానికి ఆమె తన పర్యటన సమయంలో అసోసియేటెడ్ ప్రెస్ వద్ద ఈ అంశంపై మరింత గట్టిగా మాట్లాడారు. బైడెన్ పోటీ అంశంపై ప్రశ్నించగా.. "అధ్యక్షుడు ఇప్పటికే చాలా సార్లు ఈ అంశాన్ని వెల్లడించారు. ఇక నమ్మడం అనేది మీ ఇష్టం" అని పేర్కొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

బాలింతలు రైస్‌కు బదులుగా బార్లీ, బ్రౌన్‌రైస్ తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిదని డాక్టర్లు చెబుతున్నారు. సీజనల్ ఫ్రూట్స్, ఆకుకూరలు, మెంతులను ప్రతిరోజు ఏదో ఒక రూపంలో తీసుకోవాలంటున్నారు.



# పసినవ్వుల్ని ఫొటోలుగా మలుస్తూ..



ముద్దులొలికే చిన్నారులను ఫొటోలో చూసుకుంటూ మురిసిపోతారు కన్నవాళ్లు. పసినవ్వుల్ని అందమైన ఫొటోలుగా మలుస్తూ పేరెంట్స్‌కు కొత్త అనుభూతిని అందిస్తోంది మెటర్నిటీ ఫొటోగ్రాఫర్ అమృతా సమంత్. మెటర్నిటీ, చిన్నపిల్లల ఫొటోషూట్‌కు ఆదరణ పెరుగుతున్న ఈ సమయంలో మాతృత్వపు మధురక్షణాలు, పసికందుల ఫొటోలను జీవితకాల జ్ఞాపకంగా అందిస్తున్నారు. "చిన్న పిల్లలను ఫొటోలు తీయాలంటే ఫొటోగ్రఫీ తెలిస్తే చాలదు వారిని అర్థం చేసుకోవడం కూడా తెలియాలి. పిల్లల ఫొటోలు చక్కగా రావాలంటే ముందుగా వారిని గౌరవించాలి. నా స్టూడియోలోకి పిల్లలు రాగానే వారిని ఫొటో కోసం హడావిడి చేయను. వారిని చూసి నవ్వుతాను. వారు కొత్తవాతావరణానికి అలవాటు పడేలా చేస్తాను. వారి తల్లిదండ్రులతో ఫొటోషూట్ గురించి కాసేపు మాట్లాడిన తరువాతే ఫొటోలు తీస్తాను. కొందరు తమ పిల్లలతో మిల్క్‌బాత్ షూట్, కేక్ స్మాష్ వంటి ఫొటోషూట్స్ చేయండని అడుగుతుంటారు. అయితే పిల్లలకు అలవాటులేని తెలియని వాటితో ఫొటోషూట్ చేస్తే వారు భయపడి, బిగుసుకుపోయే అవకాశం ఉంది. అందుకే ఈ విషయంలో పిల్లలను ఒత్తిడి చేయొద్దని తల్లిదండ్రులకు చెబుతాను.

### శ్రమ, ఓపిక రెండు కళ్లు

మగవాళ్లు ఎక్కువగా ఉండే ఈ రంగంలో నేను రాణించడమే కాదు ఎక్కువగా మహిళలకే అవకాశాలు ఇస్తుంటాను. ఆడవాళ్లు కుటుంబాన్ని చూసుకుంటూనే ఉద్యోగం కూడా చేయగలరని చాటడమే నా ఉద్దేశం. కొత్తగా ఫొటోగ్రఫీని ఎంచుకునేవాళ్లకు నేను చెప్పేదేమంటే నిరంతరం శ్రమ, ఓపిక ఫొటోగ్రాఫర్లకు రెండు కళ్ల లాంటివి. - అమృతా సమంత్



### ప్రశ్న సమాధానం

## అవాంఛిత రోమాలు ఎలా తొలగించాలి?

మహిళలు ఆసక్తి చూపించేది తమ అందం పైనే. అందరిలో తానే అందంగా కనబడాలని అనుకుంటారు. ఎంత అందంగా ఉన్నా, ముఖంపై వెంట్రుకలు ఉంటే అవి వారి అందాన్ని తగ్గిస్తాయి. కొంతమందికి పెదవులపై అవాంఛిత రోమాలు. ఉండటంతో చాలా గిల్టీగా ఫీలవుతారు. అవాంఛిత రోమాలు ఉన్నట్లయితే మీ అందమైన ముఖాన్ని దాచి వేయకుండా సహజ పద్ధతిలోనే అవాంఛిత రోమాలను తొలగించుకోవచ్చు. ఒక చెంచా పసుపు, శనగపిండి, బియ్యం పిండిలో పాలు కలిపి ఆ మిశ్రమాన్ని అవాంఛిత రోమాలపై అప్లై చేసి 20 నిమిషాల తర్వాత మృదువుగా - మర్దన చేసి కడిగివేయాలి. వారానికి ఒకటి లేదా రెండు సార్లు చేస్తే అవాంఛి రోమాలు తగ్గుతాయి. కొందరిలో హార్మోన్స్ ప్రభావంతో ముఖంపై అవాంఛిత రోమాలు వస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

## డయాబెటిక్ రోగులకు బెస్ట్ ఫుడ్ కాకరకాయ చిప్స్

### హెల్దీ ఫుడ్

కావాల్సిన పదార్థాలు
కాకరకాయలు - వంద గ్రాములు
పసుపు - అర స్పూను
ధనియాల పొడి - అర స్పూను
కారం - అర స్పూను
జీలకర్ర పొడి - అర స్పూను
నూనె - డీప్ ఫ్రై చేయడానికి సరిపడా
బియ్యప్పిండి - యాభై గ్రాములు
కార్న్ ఫ్లోర్ - యాభై గ్రాములు

1. కారకకాయలను బాగా శుభ్రం చేసి గుండ్రంగా కట్ చేసుకోవాలి. మధ్యలో గింజలను తీసి వేయాలి. 2. అప్పుడు చక్రాల్లా వస్తాయి కాకరకాయ ముక్కలు. 3. వాటిని ఉప్పు కలిపిన నీళ్లలో అయిదు నిమిషాలు నానబెట్టుకోవాలి. ఇలా చేయడం వల్ల చేదు పోతుంది. 4. నీటిని వడకట్టేసి గుండ్రని కాకరముక్కలను ఒక గిన్నెలో వేసుకోవాలి. 5. ఆ గిన్నెలో జీలకర్ర పొడి, పసుపు, కారం, ధనియాల పొడి, కాస్త ఉప్పు వేసి కలపాలి. 6. బియ్యప్పిండి, కార్న్ ఫ్లోర్ వేసి ముక్కలకు పట్టేలా కలపాలి. 7. కళాయిలో నూనె వేసి ముక్కలను వేసి వేయించాలి. 8. క్రిస్పీగా వేపుకున్నాక తీసి ఆయిల్ పీల్చే కాగితంపై వేయాలి. 9. నూనె మొత్తం పీల్చుకున్నాక వాటిని తినేయడమే.



### హెల్ప్ డెస్క్

## గర్భిణిలు ఈ ఆహార జాగ్రత్తలు తప్పనిసరి

సాధారణంగా గర్భం దాల్చాక పోషకాహారం మీద దృష్టి పెడుతుంటారు. కానీ వాస్తవానికి ముందే అంటే అండం విడుదలై ఫలదీకరణం చెందిన మొదటి 15 రోజుల్లోనే బిడ్డ శరీర నిర్మాణానికి సంబంధించిన బ్లూప్రింట్ మొత్తం తయారవుతుంది. అంటే ముందు నుంచే బరువు, ఆహారం విషయంలో జాగ్రత్త తీసుకోవాలి. అప్పుడే కాబోయే అమ్మ ఆరోగ్యంగా ఉండటమే కాకుండా బిడ్డ ఎదుగుదలకూ పోషకాలను అందించగలదు. అంతేకాదు, తన శరీరంలో శక్తి నిల్వలు పెంచుకోవడమూ చాలా అవసరం. బీఎమ్ఐ 18 కంటే తక్కువగా ఉన్నప్పుడు చాలా తక్కువ బరువుగా నిర్ధారిస్తారు. కాబట్టి గర్భం దాల్చాలనుకునే మహిళ ఎత్తుకు తగిన బరువు ఉండాలి. ఇలాంటివాళ్లు తమ ఆహారంలో మాంసకృత్తులు, ఇనుము, ఫోలిక్ యాసిడ్, విటమిన్లు, జింక్, ఒమేగా-3 కొవ్వుల్ని తీసుకోవాలి.

చైతన్యరథం
https://www.telugudesam.org/

## చిత్రం



'డీడీఎల్‌జే లాంటి చిత్రాలను రీమేక్ చేయాలని అనుకోను. కభీ ఖుషీ కభీ గమ్ సినిమా విషయంలోనూ అదే అనిపిస్తుంది. ఎందుకంటే అవి ఒకేసారి మ్యాజిక్‌ని సృష్టించగలవు. మళ్లీ దానిని రీమేక్ చేస్తే అలాంటి అనుభూతి కలగదు. నిరాశపడతారు' - కాజోల్



**18** ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కబోతున్న చిత్రాన్ని మార్చి 18న ప్రారంభించబోత ఎన్నట్లు తెలిసింది.



### 'భాషతో సంబంధం లేకుండా అందరికీ అవకాశాలు వస్తున్నాయి'

హిందీలోనూ చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్న రకుల్ ప్రీత్ సింగ్ బాలీవుడ్ చిత్ర పరిశ్రమ గురించి మాట్లాడింది. "విషయం లేది దాని గురించి చర్చ జరుగుతోంది అనిపిస్తుంది. సోషల్‌మీడియా బాగా పెరగడంతో స్వేచ్ఛగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. దక్షిణాది సినిమాలు బాగా ఆడటం నాకు సంతోషంగా ఉంది. ఓటీటీలు రావడంతో అక్కడి సినిమాల్ని చూసేవాళ్లు కూడా పెరిగారు. నా దృష్టిలో ప్రాంతీయ సినిమాలు. హిందీ సినిమా ఈ రెండూ భారతీయ చిత్ర పరిశ్రమలో భాగమే. నాకు తెలిసి గొప్పకాలంలో ఉన్నాము. ఏ భాషలో మంచి సినిమా వచ్చినా అందరూ చూసే వీలు కలిగింది. అదే సమయంలో నటులు. దర్శకులు. సాంకేతిక నిపుణులు.. ఇలా అందరికీ భాషతో సంబంధం లేకుండా అవకాశాలు దక్కుతున్నాయి" అని చెప్పింది రకుల్.



### గ్యాంగ్‌స్టర్‌గా విజయ్.. గడ్డకట్టే చలిలో చిత్రీకరణ

లోకేష్ కనగరాజ్ తెరకెక్కిస్తున్న చిత్రం 'లియో'. విజయ్. త్రిష జంటగా నటిస్తున్నారు. సెవెన్ స్క్రీన్ స్టూడియోస్ సంస్థ నిర్మిస్తోంది. కశ్మీర్‌లో మైనస్ 12డిగ్రీల ఉష్ణోగ్రతలో సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు. ఈ విషయాన్ని దర్శకుడు మిస్కిన్ వెల్లడించారు. ప్రస్తుతం విజయ్. త్రిష. గౌతమ్ మేనన్‌లతో సహా సుమారు 500మంది సిబ్బంది ఆ గడ్డ కట్టించే చలిలో చిత్రీకరణలో పాల్గొంటున్నట్లు చెప్పారు. 'ఖైదీ'. 'విక్రమ్' సినిమాల తర్వాత ఆ కథా ప్రపంచం నుంచి వస్తున్న కొత్త చిత్రమిది. విజయ్ గ్యాంగ్‌స్టర్‌గా కనిపించనున్నట్లు సమాచారం. బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. ఈ సినిమా అక్టోబరు 19న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## క్రీడలు

భారత్, ఆస్ట్రేలియా 3వ టెస్ట్ మ్యాచ్ మార్చి ఒకటో తేదీ నుంచి జరగనుంది.



### మెస్సీని వరించిన బెస్ట్ మెన్స్ ప్లేయర్ అవార్డు

అర్జెంటీనా ఫుట్‌బాల్ స్టార్ లియోనెల్ మెస్సీకి బెస్ట్ మెన్స్ ప్లేయర్ కిరీటం వరించింది. పారిస్ వేదికగా ఫెడరేషన్ ఇంటర్నేషనల్ ది ఫుట్‌బాల్ అసోసియేషన్ నిర్వహించిన బెస్ట్ ఫిఫా ఫుట్‌బాల్ అవార్డ్సులో మెస్సీ ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా మెస్సీ మాట్లాడుతూ.. ఫిఫా అవార్డు అందుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. 'బెస్ట్ మెన్స్ ప్లేయర్‌గా ఎంపికవడం వల్ల 2022వ సంవత్సరం నాకు అద్భుతమైనదిగా నిలిచింది. బెస్ట్ మెన్స్ ప్లేయర్ అవార్డును గెలుచుకోవడం చాలా గర్వంగా ఉంది' మెస్సీ అని అన్నారు.

**నేటి మ్యాచ్‌లు**

ఇండియా x ఆస్ట్రేలియా
టెస్ట్ మ్యాచ్ (ఉ.9.30 నుంచి)

# నేడు ఆసీస్‌తో మూడో టెస్ట్
# గెలిస్తే డబ్ల్యూటీసీ ఫైనల్‌కు భారత్



ఇప్పటికే 'బోర్డర్-గవాస్కర్'ట్రోఫీని చేజార్చుకున్న ఆస్ట్రేలియా.. మూడో టెస్టులో విజృంభించేందుకు కసరత్తులు చేస్తున్నది. ముఖ్యంగా భారత పిచ్‌లపై స్పిన్‌ను ఎదుర్కోలేక చతికిలబడుతున్న కంగారూలు.. ఇండోర్‌లో స్పిన్ ఉచ్చును జయించేందుకు ముమ్మర సాధన చేస్తున్నారు. నాలుగు మ్యాచ్‌ల సిరీస్‌లో తొలి రెండింట్లో విజయాలు సాధించిన భారత జట్టు కూడా సాధన కొనసాగిస్తున్నది. మరో మ్యాచ్ నెగ్గితే ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్‌కు అర్హత సాధించడంతో పాటు.. ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో రోహిత్ సేన అగ్రస్థానానికి చేరడం ఖాయమే. దీంతో మనవాళ్లు అదే జోరు కొనసాగించాలని చూస్తున్నారు. ఇండోర్ స్టేడియంలో రవిచంద్రన్ అశ్విన్‌కు మెరుగైన రికార్డు ఉండటం ఆసీస్‌ను మరింత కలవరపెడుతున్నది. ఈ ఆఫ్‌స్పిన్నర్ ఇండోర్‌లో ఆడిన రెండు టెస్టుల్లో 12.5 సగటుతో 18 వికెట్లు పడగొట్టడం విశేషం. సిరీస్ ప్రారంభానికి ముందు అశ్విన్ బౌలింగ్‌ను ఎదుర్కొనేందుకు తమ వద్ద తగిన ప్రణాళికలు ఉన్నాయని బీరాలు పలికిన కంగారూలు.. బరిలోకి దిగాక అశ్విన్. జడేజా ధాటికి చేతులెత్తేసిన విషయం తెలిసిందే. భారత స్పిన్ త్రయాన్ని ఎదుర్కొనేందుకు ప్రస్తుతం కంగారూలు నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నారు. సోమవారం స్మిత్. లబుషేన్ సుదీర్ఘంగా బ్యాటింగ్ ప్రాక్టీస్ చేయగా.. హెడ్. ఉస్మాన్ ఖవాజా కూడా సాధన కొనసాగించారు. రాహుల్‌ను వైస్‌కెప్టెన్సీ నుంచి తొలగించి సెలక్షన్ కమిటీ ముందే హెచ్చరికలు పంపింది. ఈ నేపథ్యంలో సోమవారం రాహుల్‌తో పాటు గిల్ సుదీర్ఘంగా బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశారు. కెప్టెన్ రోహిత్ శర్మ. మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ భారీ షాట్లు ప్రాక్టీస్ చేస్తూ కనిపించారు. కాస్త సంయమనం పాటిస్తే భారత పిచ్‌లపై పరుగులు చేయడం పెద్ద కష్టం కాదని వికెట్ కీపర్ కోన శ్రీకర్ భరత్ అన్నాడు.

చైతన్యరథం

# పేదల జీవన ప్రమాణాలు పెంపు టిడిపి ఘనతే

- నాగులపల్లి "ఇంటింటికి తెలుగుదేశం"లో బక్కని నర్సింహులు



ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వల్లే ప్రజల జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడ్డాయని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు పేర్కొన్నారు. "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో భాగంగా మంగళవారం షాద్ నగర్ మండలం నాగులపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా బక్కని నర్సింహులు మాట్లాడుతూ, "36ఏళ్లపాటు ఎటువంటి రవాణా సౌకర్యంగాని, పేదలకు సొంతిల్లుగాని, తాగునీటి వసతిలేని నాగులపల్లిలో అవన్నీ వచ్చాయంటే అదంతా తెలుగుదేశంవల్లే సాధ్యమైందన్నారు. పేదలకు పూరిగుడిసెల స్థానంలో కాంక్రీట్ శ్లాబుతో 100 పక్కాఇళ్లను అప్పటి సిఎం చంద్రబాబు ప్రభుత్వం పేదలకు నిర్మించిందని, ఓవర్ హెడ్ ట్యాంక్ కట్టి రక్షిత తాగునీరు అందించిందని, బిటి రోడ్లు వేసిందని, స్కూల్ బిల్డింగులు కట్టిందని, డ్వాక్రా గ్రూపులు, వెలుగు పథకంతో మహిళా సాధికారత తెచ్చిందని గుర్తుచేశారు. దీపం పథకం కింద వంట గ్యాస్ కనెక్షన్లు ఇచ్చి కట్టెల పొయ్యి బాధ తప్పించిందని అన్నారు. కామదహనం గ్రామంలో గురుకుల పాఠశాల నెలకొల్పి ఎస్సీ బిడ్డల ఉన్నత చదువులకు దోహపడిందన్నారు. అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు వరల్డ్ బ్యాంకు ఛైర్మన్ ఉల్ఫెన్ సన్ కూడా ఈ ప్రాంతాన్ని సందర్శించిన విషయం ప్రస్తావించారు.

తెలంగాణకు ఇన్ని మేళ్లు చేసిన తెలుగుదేశం పార్టీని అన్నివర్గాల ప్రజలు ఆదరించాలని, పార్టీ పూర్వ వైభవానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని" బక్కని నర్సింహులు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చంద్రయ్య(పరిగి), కె రమేశ్(షాద్ నగర్ మండలం), గంధం ఆనంద్(షాద్ నగర్ మున్సిపాలిటీ), భాస్కర్ గౌడ్(మాజీ ఎంపిటిసి), రాజశేఖర్ రెడ్డి(తెలుగు యువత), చెన్నయ్య, అంతయ్య తదితరులు పాల్గొన్నారు.



మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం నియోజకవర్గ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మెదక్ పార్లమెంటు టిడిపి అబ్జర్వర్ ఇల్లెందుల రమేష్ హాజరయ్యారు. సమావేశంలో ఇంటి ఇంటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా సభ్యత్వ నమోదు కార్యక్రమంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ వెంకటరమణ, మండల నాయకులు సంతోష్ ,కృష్ణ ,కొండి కుమార్ తదితరులు.

# వైసిపి పాలనలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రక్షణ కరువు



గన్నవరంలో తెలుగుదేశం పార్టీ ఆఫీస్ ధ్వంసం చేసిన వైసిపి గుండాల దాడిని ప్రశ్నించిన బీసీ నాయకులు వీరంకి గురుమూర్తిపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపినందున తోట్లవల్లూరులోని గురుమూర్తి గారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెదేపా నాయకులు

దేవినేని ఉమామహేశ్వరరావు గారు, కొనకళ్ళ నారాయణరావు గారు, కొల్లు రవీంద్ర గారు, వై.వి.బి. రాజేంద్రప్రసాద్ గారు, రావి వెంకటేశ్వరరావు గారు, బోడె ప్రసాద్ గారు, వర్ల కుమార్ రాజా గారు, కాగిత కృష్ణ ప్రసాద్ గారు ఇతర తెదేపా నాయకులు.

ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ గారు మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా ఆంధ్ర రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలపై మరియు తెలుగుదేశం పార్టీ ఆఫీసులపై, నాయకులు, కార్యకర్తలపై వైసిపి గుండాలు దాడులు చేస్తూ అతి కిరాతకంగా ప్రవర్తిస్తున్నారని, కొంతమంది పోలీసులు వైసీపీ నాయకులకు తొత్తులుగా మారి చట్టాన్ని దారి మళ్ళిస్తున్నారని, ఇది రాజ్యాంగ వ్యతిరేకమని రాజేంద్రప్రసాద్ అన్నారు.



## ఎన్‌టిఆర్ స్ఫూర్తితోనే సామాజిక సేవలు

ప్రతి ఒక్కరు కూడు,గూడు,గుడ్డ కలిగి ఉండాలన్న ఎన్టీఆర్ ఆశయ సాధనకు జికె స్పందన ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని గుడా మాజీ ఛైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ అన్నారు. ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా గన్ని కృష్ణ ఆధ్వర్యంలో గత తొమ్మిది నెలలుగా కొనసాగిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద రోగులకు ప్రతిరోజూ మధ్యాహ్నం అన్నదానం చేస్తున్న తుమ్వా(ద యూనిక్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్) సంస్థకు గన్ని కృష్ణ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా గన్ని కృష్ణ మాట్లాడుతూ ఎన్‌టిఆర్ ఇచ్చిన స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి అడుగుపెట్టిన తాను వారి స్ఫూర్తితోనే స్వచ్ఛంద సంస్థ నెలకొల్పి విరివిరిగా సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు.

# తాలిబన్లను తలదన్నేలా జగన్ పాలన : కొల్లు రవీంద్ర

పిచ్చి తుగ్లక్ గురించి కథల్లో, పుస్తకాల్లో చదువుకున్నాం. కానీ జగన్ రెడ్డి పాలన చూస్తే ఆ పిచ్చ తుగ్లక్ కూడా సిగ్గుతో తల వంచుకునేలా ఉంది. మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందంటూ యువగళం పాదయాత్రలో నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లిందన్న అక్కసుతో బీసీ (రజక) మహిళ మునిరాజమ్మపై వైసీపీ గూండాలు దాడికి పాల్పడి, ఆస్తి ధ్వంసం చేయడమే కాకుండా తిరిగి అట్రాసిటీ కేసు పెట్టడం సిగ్గుచేటు. తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలం శివనాథపురం పంచాయతీకి చెందిన రజక మహిళపై దాడి జగన్ రెడ్డి అరాచక పాలనకు అద్దం పడుతోంది. తప్పుల్ని ఎత్తి చూపిన వారిపై దాడులు చేయడం, తిరిగి బాధితులపై తప్పుడు కేసులు పెట్టి వేధించడం జగన్ పాలనలో నిత్యకృత్యమైపోయింది. సమస్యలను పరిష్కరించాల్సింది పోయి.. ఏదో ఒక సాకు చూపి దాడి చేయడం, తిరిగి కేసులు పెట్టడం జగన్ రెడ్డి అరాచక పాలనకు అద్దం పడుతోంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి మాట్లాడితే ఇంతలా వేధించే జగన్ రెడ్డిని సైకో కాక ఇంకేమనాలి? నేటి ఘటనకు ప్రతీకారం తీర్చుకునేందుకు ప్రతి బీసీ సోదరుడు ఏకమై నిన్ను నీ పార్టీని బంగాళాఖాతంలో పడేయడం తథ్యమని గుర్తుంచుకో. నీ పిచ్చి పాలనకు, కక్ష సాధింపు చర్యలకు వచ్చే ఎన్నికల్లో సమాధి కడతాం.



తెలుగుదేశం పార్టీ చేపట్టే ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం అదేవిధంగా మహిళల ప్రతి ఇంటికి వెళ్లి బొట్టు పెట్టే కార్యక్రమము, సభ్యత్వ నమోదు కార్యక్రమము గతంలో తెలుగుదేశం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి గడపగడపకు వెళ్లి వివరించుకుంటూ వారికి కరపత్రాలు ఇవ్వడం జరుపుటకు ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గంలోని పది డివిజన్లో ముఖ్య నాయకులు, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులతో సన్నాహక సమావేశం.

## కేంద్రం సొమ్ముకు జగన్ బటన్ నొక్కుడు ఏంటి ? : నిమ్మల

ప్రధానమంత్రి పంచిన సొమ్ముకు ముఖ్యమంత్రి బటన్ నొక్కుడు ఏమిటని ఎమ్మెల్యే నిమ్మల రామానాడు ప్రశ్నించారు. ప్రధానమంత్రి ఇచ్చిన 2 వేలుకు అదనంగా నేడు మరో 2 వేలు మీ బటన్ నొక్కుడుతో రైతులకి ఇవ్వకపోవడం దగా మోసం. రైతులు అమ్ముకున్న ధాన్యం సొమ్ములు 55 వేల కోట్లు కూడా రైతులకు ఆర్థిక సాయం గా ప్రకటనలు చేసుకొనే స్థాయికి మీరు దిగజారి పోయారు. 65 లక్షల మంది రైతులకు రైతు భరోసా అని చెప్పి, నేడు 45 లక్షల మందికే రైతు భరోసా ఇవ్వడం మోసం దగా కదా!. 15 లక్షల మంది కౌలు రైతులకు రైతు భరోసా అని చెప్పి, నేడు 49 వేల మందికి మాత్రమే రైతు భరోసా ఇవ్వడం మోసం దగా కదా!. రూ.13,500 రైతు భరోసా ఇస్తానని రూ. 7,500 మాత్రమే ఇవ్వడం ద్వారా ఒక్కొక్క రైతు సంవత్సరానికి 6,000 రూపాయల చొప్పున 5 సంవత్సరాలలో 30 వేలు రూపాయలు నష్టపోతున్నాడు.



ఖమ్మం నగరంలోని నగర డివిజన్ కో-ఆర్డినేటర్లకు 'ఇంటింటికి తెలుగుదేశం' కిట్లను పంపిణీ చేసిన ఖమ్మం పార్లమెంట్ అబ్జర్వర్ కూరపాటి వెంకటేశ్వర్లు. ఖమ్మం నగర కో-ఆర్డినేటర్ వడ్డేం విజయ్ కుమార్, డివిజన్ కో-ఆర్డినేటర్ చెన్నయ్య తదితరులు.